


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 17-03-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 183 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో

# రాజీ ప్రసక్తే లేదు



- ఏపీని కేంద్రం ఏనాడూ పట్టించుకోలేదు
- తెగతెంపులపై ఆత్మవిమర్శ చేసుకోవాలి
- ఎన్డీయే నుంచి తొలగిన తర్వాతే అవిశ్వాస తీర్మానం
- రైల్వేజోన్ విషయంలో కేంద్రం దాటవేత ధోరణి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిర్ణయాలపై తప్పుడు విమర్శలెందుకు?
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: భాజపా ప్రభుత్వం గత నాలుగు బడ్జెట్లలోనూ రాష్ట్రానికి అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ... భాజపాతో ఉండబోదని తెదేపా నిర్ణయించిందని, ఇంతటి కఠిన నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. ఆంధ్రప్రదేశ్ కష్టాలను కేంద్రం ఏనాడూ పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు అన్ని హామీలు నెరవేరుస్తామని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన భాజపా.. అధికారంలోకి రాగానే మరిచిపోయింది. సెంటిమెంట్‌తో నిధులు రావని జైట్లీ ఎలా చెబుతారు. తెలంగాణ రాష్ట్రాన్ని సెంటిమెంట్ ద్వారానే ఇచ్చిన సంగతి ఆయనకు తెలీదా? విభజన చట్టంలో ఉండే హామీలు, రాజ్యసభలో ఇచ్చిన హామీలు మాత్రమే నెరవేర్చాలని కేంద్రాన్ని కోరుతున్నా. ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోమని అడిగితే.. రక్షణ శాఖ బడ్జెట్ ప్రస్తావన ఎందుకు తెస్తారు. దేశ రక్షణను పణంగా పెట్టి మమ్మల్ని ఆదుకోమని మేం అడిగామా? మాకు దేశభక్తి లేదా? పార్లమెంటులో మా పార్టీ ఎంపీలు ఆందోళన చేస్తుంటే.. కనీసం మాట్లాడదాం రండి అని ప్రధానమంత్రి పిలువలేక పోయారు? తెదేపా విలువలు కలిగిన పార్టీ కాబట్టే ఎన్డీయే కూటమి నుంచి వైదొలగిన తర్వాతే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. కేంద్రానికి మద్దతు ఇచ్చినా కేంద్ర మంత్రి పదవులు తరువాయి 2లో

## టీడీపీ అవిశ్వాసానికి వైకాపా మద్దతు

- పార్టీ ప్రధానం కాదు.. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం
- రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి



న్యూ ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తామని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ పార్టీకైనా మద్దతు తెలిపేందుకు సిద్ధంగా తరువాయి 2లో

## ఆంధ్రులను మోసం చేసింది మోదీ ప్రభుత్వమే

- బిజెపి వైఫల్యాలను ఎండగడతాం
- సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని సీపీఎం అగ్ర నేత సీతారాం ఏచూరి ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వానికి పార్లమెంటరీ తరువాయి 2లో

## ప్రత్యేక హోదాకోసం అందరూ కలసిపోరాడాలి

- కేంద్రం తప్పుదోవ పట్టించింది
- ఏపీకి అసలు రాజధానే లేదు



న్యూఢిల్లీ: టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అన్నీ పార్టీల నుంచి స్పందన వస్తోందని, మద్దతు తెలుపుతున్నాయని కాంగ్రెస్ నేత టి. సుబ్బిరామిరెడ్డి అన్నారు. సభ ఆర్డర్‌లో తరువాయి 2లో

## వైకాపాకి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

- ప్రత్యేక హోదాకోసం టీడీపీకి మద్దతిస్తాం
- వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ప్రజల ప్రయోజనాలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ముఖ్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరువాయి 2లో

## ల్యాబ్ నుంచి ల్యాండ్‌లోకి రండి



ఇంఫాల్: శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను ల్యాబ్‌ల నుంచి ల్యాండ్‌లోకి తీసుకురావాలని, వాటిని ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో 105వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభ సమావేశంలో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఆవిష్కరణలు చేయడంలో, శాస్త్రసాంకేతికను ఉపయోగించడంలో భారత్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉందని మోదీ అన్నారు. శాస్త్రసాంకేతిక రంగంలో ముందు వరుసలో ఉన్న దేశాల సరసన భారత్‌ను నిలబెట్టాలని కోరారు.

సాధారణ ప్రజలకు సంబంధించి సాంఘిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు సైన్స్ ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. అట్టడుగు వర్గాల వద్దకు కూడా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం చేరుకోవడమే ఈ సదస్సు లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. శాస్త్రీయ రంగంలో తమ విజయాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందని, దీని ద్వారా యువతలో ఉత్సాహం నెలకొల్పినట్లవుతుందని అన్నారు. పిల్లలకు ప్రయోగశాలలు అందుబాటులో ఉంచాలని, శాస్త్రవేత్తలు పాఠశాల విద్యార్థులతో పరస్పర సంభాషణలు జరిగే విధంగా ఓ మెకానిజం అభివృద్ధి చేయాలని కోరారు. తొమ్మిది నుంచి 12వ తరువాయి 2లో

## రామసేతు తొలగించం.. రక్షిస్తాం

### సుప్రీంకోర్టుకు వెల్లడించిన కేంద్రం



ఢిల్లీ: రామసేతు కేసు విషయంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రభుత్వం రామసేతును తొలగించబోదని, దాని పరిరక్షణకు సహకరిస్తుందని స్పష్టం చేసింది. ఆడమ్స్ వంతెనగా పేరొందిన రామ సేతు తమిళనాడులోని రామేశ్వరానికి సమీపంలోని పంబన్ ద్వీపం నుంచి శ్రీలంక ఉత్తర తీరంలోని మన్నార్ ద్వీపం వరకు ఉంటుంది. భూగర్భ సిద్ధాంతాల ప్రకారం ఈ నిర్మాణం సహజంగా ఏర్పడిందని కొందరు వాదిస్తుండగా, మరికొందరు మాత్రం రావణుడితో శ్రీరాముడు యుద్ధం చేయడానికి లంకకు వెళ్లేందుకు రామసైన్యం దీన్ని నిర్మించిందని వాదిస్తున్నారు.

రామసేతు ఉన్న ప్రాంతంలో గతంలో సేతు సముద్రం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. 1990లలో దానిపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత 1997లో ప్రాజెక్టుపై ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2005లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు తుది దశకు వచ్చింది. ఈ ప్రాజెక్టు వల్ల దాదాపు 350 నాటికల్ మైళ్ల ప్రయాణం తగ్గుతుందని, భారత్‌లో సుమారు 13 చిన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఇతర మౌలిక సదుపాయాలు శ్రీలంక, తరువాయి 2లో

## సభ సజావుగా జరిగితే చర్చ చేపడతా

### స్పీకర్ సుమిత్రా మహాజన్



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ హక్కు ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై వైఎస్సార్‌సీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ స్పందించారు. తరువాయి 2లో



# బాబు, లోకేష్‌లపై పవన్ విమర్శలు శోచనీయం

## తూర్పుగోదావరి జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ



అమలాపురం : కేంద్రం సహకరించకపోయినా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అటువంటి నేతపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విమర్శలు చేయడం శోచనీయమని తూర్పుగోదావరి జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ పేర్కొన్నారు. అమలాపురంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు నిన్న కాంగ్రెస్, నేడు బిజెపి వెన్నుపోటు పొడిచాయని ఆయన మండిపడ్డారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను ఇష్టారాజ్యంగా విభజించి కాంగ్రెస్ అన్యాయం చేస్తే, ప్రత్యేక హోదా హామీని విస్మరించి ఇప్పుడు బిజెపి మోసం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే గుంటూరు సభలో బిజెపి, కాంగ్రెస్‌ల వైఖరిని తప్పుబట్టని పవన్‌కళ్యాణ్ కేవలం చంద్రబాబును, లోకేష్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ఆక్షేపణీయమని అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజలకు మేలు చేయాలని అందరూ పిలుపునిస్తుంటారని, తీరా యువత సమున్నత రీతిలో పని చేస్తుంటే బురద జల్లుతుంటారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో విద్యనభ్యసించి ఉద్యోగాన్ని, వ్యాపారాలను వదులుకుని ప్రజాసేవపై ఆకాంక్షతో రాజకీయాల్లోకి వచ్చిన లోకేష్ తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, అటువంటి వ్యక్తిపై అవినీతి బురద జల్లడం పవన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. లోకేష్ సారధ్యంలోని రాష్ట్రంలోని యువత అంతా రాష్ట్ర ప్రగతి కోసం కష్టించి పని చేస్తామని ఆయన చెప్పారు. తన మద్దతు వల్లే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, 2019లో తన మద్దతు లేకపోతే తెదేపాకు నష్టమనే విధంగా పవన్‌కళ్యాణ్ ప్రసంగం ఉందని, అయితే 2014కు ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి మద్దతు లేకుండానే తెదేపా మెజారిటీ స్థానాల్లో విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. బిజెపి, జనసేనల మద్దతు వల్ల తెదేపాకు మేలు జరిగింది ఏ మేరకో చెప్పలేం కానీ కొన్ని సామాజిక వర్గాలు వారి కారణంగా తెదేపాకు దూరమయ్యాయని వెంకటరమణ అభిప్రాయ పడ్డారు. ఎవరు కలిసి రాకున్నా చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను తెదేపా ప్రభుత్వం అభివృద్ధి చేసి తీరుతుందని అన్నారు. 2019లో తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గత నాలుగేళ్ళుగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల నిర్వహణ కోసం చంద్రబాబు పడుతున్న తపనను ప్రజలు గుర్తిస్తున్నారని చెప్పారు. తెదేపా వ్యతిరేక వైఖరిని తీసుకోవడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని పవన్ భావిస్తున్నారని, అయితే ప్రజలు మాత్రం ఆయన వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని వెంకటరమణ వ్యాఖ్యానించారు. వాస్తవాలకు దూరంగా రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ జనసేనను నడిపిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

### ఈనెల 18న
## టీటీడీలో ఉగాది వేడుకలు



విజయనగరం: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ ప్రచార పరిషత్ సంయుక్త నిర్వహణలో ఈనెల 18వ తేదీ స్థానిక టి.టి.డి కళ్యాణమండపంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం అధికారి జె.శ్యామ్‌సుందర్ తెలిపారు. శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు బ్రహ్మశ్రీ రాళ్ళపల్లి రామసుబ్బారావుచే పంచాంగశ్రవణం జరుగుతుందని యోగ,కరణ విషేషాలు,సంవత్సర ఫలితాలు తెలుసుకోవచ్చని, సాయంత్రం వసంత నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయి. అవధాన భారతి కట్టమూరి చంద్రశేఖర్ శ్రీమద్రామాయణం లోని ముఖ్య ఘట్టాలను ప్రతిరోజూ వివరిస్తారు. ఈ సమావేశంలో అర్చకులు పాణంగి నరసింహాచార్యులు, హెచ్‌డిపిపి సభ్యులు ఈశ్వరశర్మ పాల్గొన్నారు.

### ముగిసిన జాతీయ భద్రతా
## దినోత్సవ వేడుకలు

యలమంచిలి రూరల్ : మండలంలోని మలకలాపల్లి గ్రామంలో గల హైహోమ్ ఇండస్ట్రిస్ ప్రైవేటు లిమిటెడ్‌లో 47వ జాతీయ భద్రతా దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఛీప్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కేబిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పని ప్రదేశంలో భద్రతతో పని చేయడం గురించి ఆరోగ్యం కాపాడుకుంటూ పనిలో పాటించాల్సిన నియమనిబంధనలు గురించి అందరికి తెలిపారు.

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పి.చిన్నారావు మాట్లాడుతూ పని చేసే ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం సంబంధించి విషయాలలో దృడపరుచుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఏవిపి విహెచ్.చౌదరి, సీనియర్ డిజిఎం రమేష్ పండిట్, ఏజిఎం ఎల్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### నెలాఖరునాటికి
## మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి
### ఎస్‌బిఎం కార్యదర్శి రాంపాల్ సింగ్

విజయనగరం: మరుగుదొడ్ల నిర్మాణాలు ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్వచ్ఛభారత్ మిషన్ కార్యదర్శి రాంపాల్ సింగ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిషత్ సిఇఓ, గ్రామీణ నీటిసరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి జియోట్యాగింగ్ చేయాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు అదనపు నిధులు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు మంజూరు చేసామన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఇ ఎన్.వి.రమణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 4,26,948 మరుగుదొడ్లకు 3,85,647 మరుగుదొడ్లు పూర్తి చేశామని, 41వేల మరుగుదొడ్లు పూర్తిచేయ వలసి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రేరక్ ప్రజ్యోత్, డిడియు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా ఆధ్వర్యంలో
## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



విజయనగరం : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కోలగట్ల కొనియాడారు. శుక్రవారం ఉదయం కోలగట్ల నివాసంలో విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వైఎస్ ఆర్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహాదారు సభ్యుడు, వైఎస్ఆర్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారనభూతుడైనవారని, మహాత్మా బోధించిన సత్యము, హరిజరోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. నగరపాలక, మండల పార్టీ అధ్యక్షులు ఆసపు వేణు, నడిపేన శ్రీనువాసరావులు మాట్లాడుతూ పొట్ట శ్రీరాములు స్వాతంత్ర్య సాధనలో కూడా విశేష కృషి చేసారన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు జోహార్ జోహార్ పొట్టి శ్రీరాములు అని నినదించి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్.వి.వి. రాజేష్, యువజన సంఘం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి జి.వి.రంగ, బొద్దన అప్పారావు, కనకల కృష్ణ, సుంకర బాబు, మారం బాల బ్రహ్మారెడ్డి, పట్నాన పైడిరాజు, నామాల సర్వేశ్వర రావు, మున్వార్, రుహీమ్, గదం మురళి, రెడ్డి గురుమూర్తి, బోడసింగి ఈశ్వరరావు, బొద్దూరు లక్ష్మణరావు, భాస్కరరెడ్డి, తెడ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగాదిన అప్పన్న పెళ్లిరాట మరియు
## సన్నిధిలోకి సూర్యకిరణాలు తాకుట



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మి నారసింహ స్వామి వారి సన్నిధిలో కొత్త సంవత్సరం అయినటువంటి విళంబి నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవముగా జరగ నున్నాయి .ఉగాదినాడు ఉదయమున స్వామి వారికి విశేష అర్చనలు తదుపరి ఉగాదిపచ్చడి నివేదన మంగళా శాసనముల జరుగును అనంత ‍రం భక్తులకు ఉగాది పచ్చడి పంపకం జరుగును .మరల సాయం త్రం 4 గం.లకు ప్రధాన అర్చకుల చే ఆస్థాన మంటపం నందు పంచాంగ పఠనము సాయం త్రం 4:30 గం లకు శ్రీ స్వామివారి వార్షిక కల్యాణో త్సవములో భాగంగా పెళ్లి పందిరి రాట ఉడుపు కార్యక్రమం జరుగును. సాయంత్రం 5 గం లనుండి శ్రీ తెన్నేటి శ్రీనివాసశర్మ పంచాంగ కర్త వారిచే కాళ్యాణ మండ ‍పం నందు పంచాంగ పఠనం జరు గును తడుపరి పండిత సత్కా రములు, దాతల కు విశిష్ట సేవ పురస్కారములు అందజేయ బడును .తదుపరి స్వామి వారి తిరువీది ఉత్సవం జరుగును అని కనుక భక్తులు హజరై స్వామి తీర్థప్రసాదం లు స్వామి ఆశీర్వాదం పొంద వలె నని ఆలయ అధికారులు తెలి పారు

**గమనిక** : ప్రతీ సంవత్సరం ఉగాది నాడు సాయంత్రం 4 గం ల నుండి 5 గం.ల మద్య సూర్యకిరణాలు స్వామి ఆలయంలోకి ప్రవ ‍ేశించి స్వామిని తాకటం విశేషం కనుక భక్తులు ఈ దృశ్యాన్ని చూసి తరించాలని పేర్కొన్నారు

## త్రాగునీటి సమస్యలపై మానిటరింగ్ సెల్

విజయనగరం: గ్రామీణనీటి సరఫర, పారిశుధ్యశాఖ పర్యవేక్షక ఇంజనీరు కార్యాలయంలో ఎపిడిఎమెక్స్, గ్రామీణ త్రాగునీటి సమస్యలపై మానిటరింగ్ సెల్ ప్రారంభించామని పర్యవేక్షక ఇంజనీరుఎం.వి.రమణమూర్తి తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదు చేయదలచుకున్న వారు 91001 20711 నెంబరుకు కాల్ చేయవచ్చని, ఉదయం 8 గంటలనుంచి రాత్రి 8 గంటల వరకు ఈ శిబిరంలో పనిచేస్తారని ఆయన తెలిపారు.

## నూకాలమ్మ ఉత్సవాలకు పోటెత్తుతున్న భక్తులు



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తొల్లెల ఉత్సవం గణం గా జరిగింది, తొల్లెల్లు ఉత్సవం గురువారం రాత్రి పది గంటలకు గంటస్తంభం వద్ద మందుగుండ కార్యక్రమం బారీ ఎత్తున కాల్చారు. అర్ధరాత్రి ఒంటి గంట కు చదును పట్టు నుంచి అమ్మవారి ప్రతి రూపం గరగ తో పాటు చెక్క బజన, కోలాటాలు, సాముగరడిలు, పులివేషాలు ,బండ్ల వేషాలు,విధ నెల వేషాలు, బోయివీది,ఎగువపేట,దాసరికాలు, అమ్మవారి గరగ ను భీమిలి పురవీధుల్లో ఊరేగించారు అలాగే శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. భీమిలి ఎం. అర్.ఓ. గంగాధరరావు,భీమిలి ఆర్ ఐ ,రామకృష్ణ,వి.ఆర్.ఓ. మంత్రిప్రగడ. వీర్రాజు, ఇ.ఓ.కీర్తి.శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక ప్రాంత భక్తులే కాకుండా చుట్టు ప్రక్క ప్రాంతంలో భక్తులుకూడా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలోకి ప్రవేశం కోసం భక్తులు క్యూలైన్ లో వెళ్ళేందుకు అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం నుంచి తెచ్చిన ఇనుప క్యూలైన్లను వరుస క్రమంలో అమర్చారు. భక్తులు వాటిద్వారా అమ్మవారిని దర్శించుకున్నారు.పూజారులు చౌదరి సత్యరాజ్ లు భక్తుల కు ఇబ్బందులు కలుగకుండా పూజలు చక్కగా నిర్వహించారు. అదేవిధంగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా వాహనదారులు ఆయా ప్రదేశాలలో వాహనాలు నిలిపారు.అలాగే అమ్మవారి దేవాలయం వద్ద అమ్మా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్తాపకులు కదిరి జగన్నాదం ఆద్వర్యం లో పులిహార మజ్జిగ అందజేశారు,అలాగే సాగర్ వాకర్స్ ,బోయివీధి యువజన సేవా సంగం ఆద్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ ,ఆలయ అభివృద్ధి కమిటీ ,ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ ప్రసక్తే లేదు

కోరుకోలేదు. వాళ్లు ఇస్తామంటేనే రెండు మంత్రి పదవులు తీసుకున్నాం. పదవుల కంటే రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం.

14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా ఇవ్వొద్దని సూచించిందని గతంలో చెప్పారు. గురువారం రాజ్యసభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ అలాంటిదేమీ లేదని చెప్పారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. దక్షిణాది రాష్ట్రాల్లో తలసరి ఆదాయం పరంగా అట్టడుగున ఉన్నాం. మమ్మల్ని ఆదుకోవాల్సిన అవసరం కేంద్రానికి లేదా?. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు పరిశ్రమలు ఇచ్చారు. అలాంటి పరిశ్రమలు మాకూ కావాలని అడుతున్నాం. ఎన్నికలకు ముందు మోదీ ఏపీ పట్ల ఎంతో సానుభూతి చూపించారు. దిల్లీని తలదన్నే రాజధాని కట్టిస్తామన్నారు.. ఆ హామీలన్నీ ఏమైపోయాయి. అమరావతి నగరం దేశానికే తలమానికం అవుతుంది. అలాంటి నగరాన్ని నిర్మించేందుకు కేంద్రం ఎందుకు సహకరించడం లేదు.

రైల్వేజోన్ విషయంలో కేంద్రం దాటవేత ధోరణి అవలంభిస్తోంది. ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నామని.. త్వరలోనే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇతర రాష్ట్రాలకు రైల్వేజోన్ ఇచ్చినప్పుడు మమ్మల్ని అడిగారా? పోలవరం రాష్ట్రానికి జీవనాడి. అది పూర్తయితే రాష్ట్రంలో కరువు ఉండదు. ఆ ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించి రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు. పోలవరంలో అవినీతి జరుగుతోందని దుష్ప్రచారం చేస్తున్నారు. పోలవరంపై పవన్ కల్యాణ్ అవగాహన ఉండే మాట్లాడుతున్నారా?. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తీసుకున్న నిర్ణయాలపై లేనిపోని విమర్శలు చేస్తున్నారు అని చంద్రబాబు అన్నారు.

## టీడీపీ అవిశ్వాసానికి వైకాపా మద్దతు

ఉన్నామన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన విజయసాయి.. ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ కేంద్ర ప్రభుత్వంపై తామూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారు. తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి బీజేపీ మినహా ఇతర అన్ని రాజకీయ పక్షాల మద్దతు కోరినట్లు చెప్పారు. టీడీపీ అవిశ్వాస తీర్మానానికి వైసీపీ మద్దతు ఇవ్వదంటూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విషయంలో ఏ రాజకీయ పక్షానికైనా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## ఆంధ్రులను మోసం చేసింది మోదీ ప్రభుత్వమే

జవాబుదారీతనం లేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వ వైఫల్యాలను అన్నిటినీ తాము ఎండగడతామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించారు. 536 మంది సభ్యులున్న లోక్‌సభలో బీజేపీ బలం ప్రస్తుతం నామినేటెడ్ సభ్యులతో కలిపి 275. ప్రభుత్వం నిలవాలంటే 269 మంది సభ్యులు అవసరం. ఇతర పార్టీల సభ్యులతో కలిపి ఎన్డీయే ప్రభుత్వానికి 308 మంది సభ్యుల మద్దతు ఉంది.

## ప్రత్యేక హొదాకోసం అందరూ కలసిపోరాడాలి

లేదంటూ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఇవాళ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించారని, దీంతో మళ్లీ టీడీపీ మరో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చిందని... సోమవారం అయినా టీడీపీ ఎంపీలు టీఆర్ఎస్‌తో సహా కోఆర్డినేషన్ చేసి ప్రయత్నిస్తే అవిశ్వాస తీర్మానం సక్సెస్ అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీకి మెజారిటీ ఉన్నా కనీసం ప్లాట్‌ఫాం క్రియేట్ అవుతుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఏపీకి న్యాయం చేయాలని పోరాడే అవకాశం వస్తుందని, దాంతో కేంద్రం కళ్లు తెరిచే అవకాశం ఉంటుందని సుబ్బిరామిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రత్యేక హోదాపై కేంద్రం తప్పుదోవ పట్టించిందని, ఏపీకి ఇస్తే మిగిలిన రాష్ట్రాలు అడుగుతాయని చెబుతోందని.. ఆ సమాధానం సరైంది కాదని సుబ్బిరామిరెడ్డి అన్నారు. విభజన జరిగిన రాష్ట్రాలకు రాజధానులు ఉన్నాయని, ఏపీకి అసలు రాజధానే లేదని, రాష్ట్రానికి పరిశ్రమలు రావాలనే ఉద్దేశంతోనే ఆనాడు యూపీఏ ప్రభుత్వం చట్టంలో అన్ని అంశాలను పొందుపరిచిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరిచి ఏపీకి న్యాయం చేయాలని సుబ్బిరామిరెడ్డి డిమాండ్ చేశారు.

## వైకాపాకి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం

అన్నారు. ప్రత్యేక హోదా కోసం టీడీపీ అవిశ్వాస తీర్మానం పెట్టినా తాము మద్దతు ఇస్తామని చెప్పారు. మిగతా ఏ పార్టీతో పోల్చుకున్నా తాము రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తామని, అందుకోసం ఏం చేసేందుకుకైనా సిద్ధం అని స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు ట్వీటర్‌లో స్పందించిన ఆయన ప్రత్యేక హోదా విషయంలో మాట తప్పిన కేంద్ర ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిందని, అయితే, సభలో ఎవరిది పరిగణనలోకి తీసుకొని చర్చిస్తారనేది అంత ముఖ్యమైన అంశం కాదని, ఆంధ్రప్రదేశ్ పౌరుల హక్కులకు హామీ లభించిందా..? రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చిందా అన్నదే ముఖ్యం అని వైఎస్ జగన్ చెప్పారు.

‘ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ప్రజల ప్రయోజనాలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి అత్యంత ముఖ్యం.. అన్ని రాజకీయ పార్టీలకు ఈ అంశం అతీతం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా ఎవరిది పరిగణలోకి తీసుకుంటారనేది అంత ముఖ్యమైన అంశంకాదు. ఆంధ్రప్రదేశ్ పౌరుల హక్కులకు హామీ దొరికిందా రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చిందా అన్నదే ముఖ్యం’ అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఏపీ ప్రత్యేక హోదా కోసం ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం తీర్మానంపై నోటీసులు ఇవ్వగా దానిపై సోమవారం చర్చిస్తామని లోక్‌సభ స్పీకర్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో మరోసారి అవిశ్వాస తీర్మానంపై నోటీసులు ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అదే సమయంలో టీడీపీ పెట్టే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తామని కూడా స్పష్టం చేసింది.

## ల్యాబ్ నుంచి ల్యాండ్‌లోకి రండి

తరగతి చదువుతున్న వంద మంది విద్యార్థుల కోసం శాస్త్రవేత్తలు ఏడాదికి దాదాపు వంద గంటలు వెచ్చించాలని కోరారు. ఇటీవల కన్నుమూసిన విశ్వ విఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్‌ను మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన ఎందరికో స్ఫూర్తి కలిగించారని కొనియాడారు.

## రామసేతు తొలగించం.. రక్షిస్తాం

భారత్‌లలో నిర్మించొచ్చని భావించారు. అయితే ఈ ప్రాజెక్టుతో రామసేతు ధ్వంసం అవుతుందని అప్పట్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే వర్గాలు వ్యతిరేకించాయి. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రామసేతు విషయంలో మతపరమైన విశ్వాసాలు ఉన్నందున ప్రాజెక్టు కట్టకూడదని, దానికి జాతీయ వారసత్వ హోదా ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేయగా.. కేసు విచారణ కొనసాగుతోంది.

## సభ సజావుగా జరిగితే చర్చ చేపడతా

వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఇచ్చిన నోటీసులు తనకు అందాయని చెప్పారు. ఈ మేరకు నోటీసులను ఆమె చదివి వినిపించారు కూడా. లోక్‌సభ నియమావళిలోని 17 అధ్యాయం 198(బీ) నిబంధన మేరకు వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసులు నాకు అందాయి. హౌజ్ అదుపులోకి వస్తే దానిపై చర్చ చేపడతాను.. అని స్పీకర్ సుమిత్రా మహాజన్ చెప్పారు. ఆ సమయంలో కొన్ని పక్షాలు వేర్వేరు డిమాండ్లతో స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేస్తుండటంతో ఆమె సభను సోమవారానికి వాయిదా వేశారు. దీంతో వైఎస్సార్‌సీపీ సోమవారం మరోసారి నోటీసులు ఇవ్వనున్నట్లు ఆ పార్టీ ఎంపీలు తెలిపారు.

సభ అదుపులో ఉంటేనే అవిశ్వాసం చర్చ సాధ్యం..

రాజ్యాంగంలోని 75(3) ప్రకరణ ప్రకారం లోక్‌సభకు మంత్రిమండలి బాధ్యత వహిస్తుంది. దానిపై నమ్మకం కోల్పోయామని భావించినప్పుడు ఏ సభ్యుడైనా అవిశ్వాస తీర్మాన కోసం నోటీసు ఇవ్వొచ్చు. లోక్‌సభ నియమావళిలోని 17 అధ్యాయం 198(బీ) నిబంధన మేరకు అవిశ్వాస తీర్మానం కోసం నోటీసును లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు ఇస్తారు. ఈ తీర్మానాన్ని సభలో చర్చకు చేపట్టాలంటే కనీసం 50 మంది సభ్యుల మద్దతు అవసరం. నోటీసును స్పీకర్ పరిశీలించాక.. సభ్యుల మద్దతుందని సభ్యుడు చెప్పిన తర్వాత.. ఆ 50 మంది లేచి నిలబడాలి. స్పీకర్ సంతృప్తి చెందితే.. చర్చకు స్వీకరిస్తారు. నోటీసును స్పీకర్ పరిగణనలోకి తీసుకోవాలంటే ఆ రోజు సభ క్రమపద్ధతిలో ఉండాలి. లేకుంటే తరువాతి రోజుకు ఆ సభ్యుడు మరోసారి నోటీసివ్వాలి. అవిశ్వాస తీర్మానాన్ని సభ చర్చకు చేపడితే.. అది ముగిశాక ఓటింగ్ నిర్వహిస్తారు. తీర్మానానికి అనుకూలంగా మెజార్టీ సభ్యులు ఓటేస్తే ప్రభుత్వం పడిపోతుంది.

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

గొలుగొండ : ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించడం తగదని ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు అన్నారు. మండలంలో గుండుపాల ప్రాధమికోన్నత పాఠశాలలో శుక్రవారం నల్లబ్యాడ్జిలతో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓడిఎఫ్, బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడంతో విద్యార్థులకు పూర్తిస్థాయి విద్యను అందించలేకపోతున్నామన్నారు. దీంతో ఉపాధ్యాయులు పలు బోధనేతర పనులు ప్రభుత్వం అప్పగించడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు. పిఆర్‌సి, డిఎ బకాయిలు సకాలంలో చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీచ్‌లో రోడ్లు, పుట్‌పాత్‌లపై చెత్తా చెదారాలు లేకుండా చూడండి

**పుట్‌పాత్‌లు, బీచ్ గోడలు పరిశుభ్రంగా ఉంచండి**

**వెండర్స్ పుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించాలి**

**పారిశుధ్యాన్ని దినచర్యగా, ప్రణాళికా బద్దంగా నిర్వహించండి**

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశాలు**

విశాఖపట్నం: బీచ్‌లో రోడ్లు, పుట్‌పాత్‌లపై చెత్తా చెదారాలు లేకుండా మరింత పరిశుభ్రంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన పాంబీచ్ హోటల్ నుండి స్పెన్సర్స్ వరకు బీచ్‌లో పర్యటించి పలు సూచనలు చేశారు. పుట్‌పాత్‌లు, ర్యాంపులు పాడయిన చోట మరమ్మతులు చేయాలని ఆదేశించారు. బీచ్ వెండర్స్ పుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించుకోవాలని, పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. బీచ్ లోపల రాళ్ళు, రప్పలు లేకుండా ఏరి వేయాలని కోరారు. బీచ్‌కు వచ్చే సందర్శకులు, పర్యాటకులను ఆకట్టు కోనేలా చూడాలని పేర్కొన్నారు. పారిశుధ్యాన్ని దినచర్యగా, ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని కోరారు. బీచ్ పారిశుధ్యంపై



అవగాహన కల్పించడానికి వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సమావేశపరచాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## *పూర్ణానంద సమాజంలో ఉగాది ఉత్సవాలు*

పూర్ణామార్కెట్ : గ్రేటర్ విశాఖలోగల వైశాఖి జల ఉద్యానవనం ఎదురుగా ఉన్న పూర్ణానంద సమాజంలో విళంబి నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం ఉ(యు)గాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడునని సమాజ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం స్వామి వారికి విశేష పూజ, అలంకరణ, ప్రసాద వితరణ జరుగుతుందని వారు తెలిపారు. పూజ్యులైన వి.వి. రంగనాధం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, నగర ప్రజలు, తరతమ బేధభావం పాటించక సామూహికంగా భక్తి కార్యక్రమములలో పాల్గొని రామనామ సంకీర్తన గావించెదరని అన్నారు.

## ఈ ఏడాది కేంద్ర రాష్ట్రాలపై ప్రజాగ్రహం తప్పదు

**విశాఖ శ్రీ శారాదా ఫీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి**

పెందుర్తిః ధనస్సు రాశిలో శని ప్రవేశించి ఉండటం వలన .... అలాగే కుజ స్తంభన వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏంతో ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని విశాఖ శ్రీ శారాధా పీఠాధిపతి జగద్గురు స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా చినముషిడివాడలో ఉన్న శారదా పీఠంలో స్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఈసారి ఇబ్బందులు పడతాయన్నారు. ప్రజాగ్రహానికి ప్రభుత్వాలు గురయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. కుజ స్తంభన వలన ప్రభుత్వానికి మరింత ఇబ్బందులు తప్పవన్నారు. ఈ సంవత్సరంలో ఎండలు మండే అవకాశాలు ఉన్నాయన్నారు. నీటి ఎద్దడి మూలంగా పంటలు సరిగ్గా పండక రైతులు ఇబ్బంది పడే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. గ్రహ స్థితులు అనుకూలంగా లేకపోవడంతో ప్రజలకు కూడ ఇబ్బందులు తప్పేలా లేవన్నారు. ఈ పరిస్థితులు నుంచి ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆటు ప్రజలకు ఉపశమనం కలిగించే వీలుగా విశాఖ శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



అభిషేకాలు జరిపిస్తున్నామన్నారు. శారాదా పీఠం నిరంతరం ప్రజలు శ్రేయాస్సు కోసం కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగా గ్రహాల నుంచి ప్రజలకు, ఆటు ప్రభుత్వాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నర్సింగ్ విద్యార్ధులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ

సాగర్‌నగర్ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నర్సింగ్ వృత్తి విద్యను అభ్యసిస్తున్న వారికి వృత్తి నైపుణ్యం-భావప్రకటన సామర్ధ్యంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. లక్ష్మిప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నర్సింగ్ వృత్తికి భావవ్యక్తీకరణ, ఓర్పు అవసరం అన్నారు. కమ్యూనికేషన్‌స్కిల్స్ పెంచుకోవడం ద్వారా అంతర్జాతీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. కనకలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గీతం ఆంగ్లభాషా విభాగం అధిపతి ప్రొఫెసర్ సి. ప్రజ్ఞ రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

## ఎమ్మెల్యే తనయుడు చేతులుమీదుగా దోమతెరల పంపిణీ

అనకాపల్లి : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పేదలకు శుక్రవారం దోమతెరలు పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే పీలా తనయుడు శ్రీకాంత్ వీటిని పేదలకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, బొలిశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లాడ్రీ బల్లలపై పోలీసులు దాడులు

అనకాపల్లి : మునగపాక మండలంలో నారాయుడుపాలెం గ్రామంలో అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహించిన లాడ్రీ బల్లలు (గుళ్లాట)పై మునగపాక పోలీసులు దాడి చేసారు. ఈ దాడిలో లాడ్రి బల్లలు నిర్వహిస్తున్న నలుగురుని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2300 రూపాయలు నగదు స్వాదీనం చేసుకున్నట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై అల్లు స్వామినాయుడు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు స్వామినాయుడు తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



ఆంధ్ర విశ్వవిద్యాలయం : దివ్యాంగులు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో సోషల్ వర్క్‌విభాగం, రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు 'పర్సన్స్ విత్ డిజెబులిటీస్-పర్‌స్పెక్టివ్స్, ప్రోబ్లమ్స్ అండ్ ప్రొటెక్షన్'ను ఆయన ప్రారంభించారు. ప్రతీ భవనంలో ర్యాంప్‌లు నిర్మాణం పూర్తిచేసి లిఫ్టలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వర్సిటీకి చెందిన 11 మంది దివ్యాంగులు అంతర్జాతీయ క్రీడా పోటీలలో పాల్గొని 17 పతకాలను సాధించారన్నారు.

రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను నైపుణ్యాలతో సుసంపన్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీరికి ప్రత్యేకంగా సాఫ్ట్‌స్కిల్స్‌లో సైతం శిక్షణ అందించడం జరిగిందన్నారు.

సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ ప్రపంచంలో 15 శాతం మంది, మన దేశంలో 2.5 శాతం మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య కె.విశ్వేసర్వర రావు మాట్లాడుతూ కుటుంబం, సామాజిక అభివృద్ధి ప్రధాన అంశాలుగా సదస్సు నిర్వహణ జరుగుతోందన్నారు. సోషల్‌వర్క్‌లో ప్రత్యేకంగా ఒక బోధన అంశంగా దివ్యాంగుల సంక్షేమాన్ని బోధించడం జరుగుతోందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉపయుక్తంగా ప్రత్యేక సదుపాయాలను కల్పన చేయాల్సి ఉందన్నారు.

టిస్ పూర్వ ఆచార్యురాలు ఆచార్య లీనా కాశ్యప్, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయర్త ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు ప్రత్యేక సంచికను వీసీ నాగేశ్వర రావు ఆవిష్కరించారు.

## జిమ్‌సర్ క్రీడోత్సవాలు ప్రారంభం



సాగర్‌నగర్ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య విద్యార్ధులకు వార్షిక క్రీడోత్సవాలు శుక్రవారం జిమ్‌సర్ మైదానంలో ప్రారంభమయ్యాయి. జిమ్‌సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయప్రకాశ్ బాబు పురుషుల క్రీడలను, గైనకాలజి విభాగం అధిపతి డాక్టర్ ఎస్.వి. వరలక్ష్మి మహిళల క్రీడలను ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా వైద్య విద్యార్ధులు ఈ పోటీలలో పాల్గొంటున్నారని జిమ్‌సర్ క్రీడా విభాగం అధ్యక్షులు డాక్టర్ జి.సుబ్బారావు తెలిపారు.

## ఔషధ రంగంలో స్టార్టప్‌లకు అవకాశం




సాగర్‌నగర్ : నూతన ఔషధాలను తయారుచేయడానికి, పరిశోధనలు చేపట్టడానికి, ఔషధాల డిజైనింగ్ రంగంలో పెట్టుబడులకు భారతప్రభుత్వ స్టార్టప్ ఇండియా కార్యక్రమం దోహదపడుతుందని బయోనెస్ట్ సిఇఓ డాక్టర్ శ్రీధర్ ఆర్. ఓలేటి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలోని బయోటెక్నాలజి, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన "రేషనల్ డిజైన్ ఆఫ్ ఇన్‌హిబిటర్స్ ఇన్ కేన్సర్" వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఔషధ రంగంలో కేడ్ పరిజ్ఞానంద్వారా మందులను డిజైనింగ్ చేయడంవల్ల త్వరితగతిన ఔషధ ఉత్పత్తి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుతం దేశంలోని ఔషధ పరిశ్రమలలో కేడ్ పరిజ్ఞానం విరివిగా ఉపయోగిస్తున్నారని దీనిపై పీజి స్థాయిలో విశ్వవిద్యాలయాలు విద్యార్ధులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ ఆర్. ఓలేటిని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్. పోతరాజు సన్మానించారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. లక్ష్మిప్రసాద్ అధ్యక్షత వహించగా బయోటెక్నాలజి విభాగం అధిపతి ప్రొఫెసర్ కాశిమ్‌బీబి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి జి.వి.ఆర్. శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**జివియంసి విభాగాధిపతులు అకౌంట్స్ మరియు ఆడిట్‌లో**

## తప్పులు దొర్లకుండా వ్యవహరించండి

**- కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్న : జివియంసి విభాగాధిపతులు, జోనల్ కమిషనర్లు అకౌంట్స్ అండ్ ఆడిట్‌లో తప్పులు దొర్లకుండా వ్యవహరించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అకౌంట్స్ నిర్వహణ, ఆడిట్ అబ్జక్షన్లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలను పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. ఆడిట్ మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. 2018-19 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి అన్ని అకౌంట్స్ రీకన్సెల్ అయ్యేలా చూడాలని తేడా వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవల్సి వస్తుందని స్పష్టం చేశారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్ వర్మ స్వాగతం పలికారు. అనంతరం లోకల్‌ఫండ్ ఆడిట్ ఉపసంచాలకులు హరిప్రసాద్ అకౌంట్స్, ఆడిట్ లక్ష్యాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ గావించారు. సమావేశానికి చీఫ్ ఇంజనీరు ఎన్.దుర్గాప్రసాద్, సిసిపి విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) సకలారెడ్డి, యుసిడి పిడి డి.శ్రీనివాసన్ అందరు హెచ్.ఓ.డి లు సూపరింటెండెంట్స్, అకౌంట్స్, ఆడిట్ అధికారులు హాజరైనారు.

## ఘనంగా పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు



అనకాపల్లి : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకులు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పట్టణంలోని రామచంద్ర ధియేటర్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముందుగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పార్టీ జాజుల రమేష్, వేగి త్రినాధ్, ఎస్‌సిసెల్ కన్వీనర్ మామిడి నూకరాజు, సూరిశెట్టి రామచంద్రరావు, ప్రజా రాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు, బహుజన సమాజవాది పార్టీ నాయకులు సూదికొండ మాణిక్యాలరావు, తదితరులు ప్రసంగించారు. అమరజీవి సేవలను కొనియాడారు. కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నేడు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉగాది సంబరాలు

**జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం**

విశాఖపట్న : నిరంతరం మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఆటవిడుపుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సూర్యాబాగ్‌లోని వైశాఖి జల ఉద్యానవనంలో శ్రీ విళంబినామ సంవత్సర ఉగాది సంబరాలను శనివారం నిర్వహిస్తున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్‌లు తెలియజేశారు. శనివారం డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఈ సంబరాలు మొదలవుతాయని ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లక్కీడీప్, పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం అర్బన్, రూరల్ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో ఈ సంబరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు పంచాంగాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఏడాది ఆగస్టు 8వ తేదీన ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు మరియు ప్రెస్ పర్సన్స్‌కు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంకు సంబంధించి ప్రభుత్వం జీఓఎంఎస్ నెం. 39 పేరిట జీఓను జారీ చేసిందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలియజేశారు. త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంపై తొలి నుండి ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందేనని చెప్పారు. ప్రభుత్వం ఎట్టకేలకు జీఓ జారీ చేయడం వెనుక ఏపీడబ్ల్యూజేఎఫ్ పట్టుదల, కృషి ఉందని ఇందుకు గాను ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, కేటాయింపుపై విధివిధానాలను రూపొందించేందుకు నలుగురు సభ్యులతో కమిటీని నియమించింది. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు ఛైర్మన్‌గా ఏర్పాటైన కమిటీలో రాష్ట్ర అర్బన్ హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖమంత్రి పి.నారాయణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్‌లు సభ్యులుగాను, రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా జీఓ కాపీలను మీడియాకు అందజేశారు. అక్రిడేషన్ల జీఓ కూడా విడుదలైనట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ్, ఎస్.ఎన్.అనూరాధ, ఏపీబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, కోశాధికారి ఎ.సాంబశివరావు, ఇతర ప్రతినిధులు, ఎన్.రామకృష్ణ, డి.సీతారామమూర్తి, ఎం.ఎ.ఎన్.పాత్రుడు, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, చింతా ప్రభాకర్, ఎం.వి.రాజశేఖర్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బీచ్‌లో రోడ్లు, పుట్‌పాత్‌లు పై చెత్తా చెదారాలు లేకుండా చూడండి

విశాఖపట్నం : బీచ్ లో రోడ్లు, పుట్‌పాత్‌లపై చెత్తా చెదారాలు లేకుండా మరింత పరిశుభ్రంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన లో భాగంగా శుక్రవారం ఆయన ఫాంబీచ్ హోటల్ నుండి స్పెన్సర్స్ వరకు బీచ్‌లో పర్యటించి పలు సూచనలు చేశారు. పుట్‌పాత్‌లు, ర్యాంపులు పాడయిన చోట మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు.

బీచ్ వెండర్స్ పుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించుకోవాలని, పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. బీచ్ లోపల రాళ్ళు, రప్పలు లేకుండా ఏరి వేయాలని కోరారు. బీచ్‌కు వచ్చే సందర్శకులు, పర్యాటకులను ఆకట్టు కోనేలా చూడాలని పేర్కొన్నారు.

పారిశుధ్యాన్ని దినచర్యగా, ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని కోరారు. బీచ్ పారిశుధ్యంపై అవగాహన కల్పించడానికి వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సమావేశపరచాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఇది రైతు బడ్జెట్

కేసీఆర్ దార్శనికతకు అనుగుణంగా ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ప్రవేశపెట్టిన 1,74,453 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ యధారీతిలో రైతన్నలకు పెద్దపీట వేయడం సముచితంగా ఉన్నది. గత బడ్జెట్ 1,49,000 కోట్లను తాజా బడ్జెట్ మించిపోయింది. తెలంగాణ ఏర్పడితే బతికి బట్టకట్టలేదనే దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ రాష్ట్రం పలురంగాలలో పరుగులు పెట్టడం ప్రజలకు ధీమా కలిగిస్తున్నది. నాలుగేండ్లలో రాష్ట్రం జోరుమీదున్నదనడానికి వృద్ధి రేటే సాక్ష్యం. 2013-14లో జాతీయ సగటు 5.9 కన్నా తక్కువగా 4.2 శాతం ఉన్న స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి ఆ తర్వాత ఏటేటా పెరుగుతూనే ఉన్నది. తాజా ఆర్థిక సంవత్సరంలో 10.4 శాతం అంచనాకు రావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేండ్లలో మౌలిక వసతుల నిర్మాణంపై కృషిని కొనసాగిస్తూనే వ్యవసాయరంగంలో పలు నిర్మాణాత్మక మార్పులు చేపట్టడం వల్ల రైతులోకమే కాకుండా, మొత్తం గ్రామీణ రంగమే సంపద్వంతం అవుతుందనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను అర్థం చేసుకోవడానికి అంకెలను మాత్రమే చూస్తే సరిపోదు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలలో సామాజికాభివృద్ధి దృక్కోణం, అభివృద్ధి వ్యూహం మిళితమై ఉన్నది. సామాజిక పరివర్తనకు సాధనంగా ఉండాలన్న ఆధునిక రాజ్య ధ్యేయానికి అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. సామాజిక కోణంలో చూసినా, భౌగోళికంగా పరికించినా బడ్జెట్ సమతులాభివృద్ధికి లక్ష్యంగా ఉందని తెలుస్తుంది. అట్టడుగు వర్గాలకు చేయూతతోపాటు అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యం పూలదండలో దారం మాదిరిగా దాగి ఉంది. దేశంలోనే సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక నిధులను కేటాయించి మొదటి స్థానంలో నిలిచి న తెలంగాణ తాజా బడ్జెట్‌లో ఆ ఘనతను కాపాడుకున్నది. కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గోదావరి, కృష్ణా నదులపై 23 భారీ, 13 మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు మిషన్‌కాకతీయ ద్వారా చెరువుల తవ్వకం సాగుతున్నది. రాష్ట్ర ప్రభు త్వం నీటి పారుదల ప్రాజెక్టులకు 25 వేల కోట్లు కేటాయిస్తూనే, రైతులకు పెట్టుబడి చేయూతకు 12 వేల కోట్లు, పంట బీమాకు 500 కోట్లు, సూక్ష్మ వ్యవసాయానికి 127 కోట్ల ను కేటాయించింది. వ్యవసాయ యాంత్రీకరణకు 522 కోట్లు, పాలీహౌజ్, గ్రీన్‌హౌజ్ సాగు కోసం 120 కోట్లు కేటాయించింది. ఇప్పటికే భారీగా యంత్ర, పరికరాలను సబ్సిడీతో సరఫరా చేసింది. ఈ కేటాయింపులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణాత్మక మార్పులు ముఖ్యమైనవి. ప్రతి మండలానికి కనీసం ఒక గిడ్డంగి ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. ఈ కేటాయింపులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మౌలిక సంస్కరణలు గమనార్హమైన వి. వ్యవసాయాన్ని గిట్టుబాటుగా చేయడానికి కావలసిన మౌలిక సంస్కరణలను ప్రభుత్వం చేపట్టింది. భూ రికార్డులను ప్రక్షాళన చేయడం కూడా ఇందులో భాగమే. రైతు సమన్వయ సమితుల ఏర్పాటు ఇందులో కీలకమైనది. ఈ సమితులు అన్నివిధాలుగా రైతులకు అండగా ఉంటూ క్రియాశీల పాత్ర పోషిస్తాయనేది తెలిసిందే. రైతులు వ్యవసాయాన్ని వ్యాపారం మాదిరిగా లాభసాటిగా నిర్వహించడానికి రైతులు సమన్వయ సమితులు కీలకపాత్ర వహిస్తాయి. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం సంక్షోభంలో పడి రైతులు గగ్గోలు పెడుతున్న దశలో, తెలంగాణ ప్రభుత్వం మాత్రం వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో లాభసాటిగా సాగించడానికి కావలసిన నిర్మాణాన్ని సిద్ధం చేస్తున్నది. ఇందుకు మౌలిక వసతులను, సంస్థాగత నిర్మాణాలను రూపొందిస్తున్నది. వ్యవసాయం లాభసాటిగా మారితే గ్రామీణరంగ స్వరూపమే మారిపోతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలపైనా, కులవృత్తులపైనా దృష్టిసారించింది. తద్వా రా గ్రామాలను ఉత్పత్తి కేంద్రాలుగా, వృత్తి నిపుణులను సంపద సృష్టికర్తలుగా మార్చ తలపెట్టింది. దేశానికి మార్గదర్శిగా ఉండేవిధంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తున్నది. గొర్రెలు, చేపల పెంపకం వంటి కులవృత్తులకు నిధులు కేటాయించడం ఇం దులో భాగమే. పౌల్ట్రీ రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నది. దీనికితోడు అత్యంత వెనుకబడిన కులాల కోసం ఇప్పటికే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా సామాజిక వర్గాల సాధికారత కోసం ప్రయత్నిస్తున్నది. కుల వృత్తులకు ప్రోత్సాహం వల్ల సామాజిక పరివర్తన జరుగుతుంది. అయితే గ్రామం ఒక యూనిట్‌గా అభివృద్ధి చెందాలంటే, అందుకు అనుగుణమైన అధికారాలు, బాధ్యతలను అప్పగించాలె. దీనికి అనుగుణంగా గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి పదిహేనువందల కోట్లు, నగర సంస్థలకు వెయ్యి కోట్లు తాజా బడ్జెట్‌లో కేటాయించింది. స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపుపై సూచనలు ఇవ్వడానికి ఫైనాన్స్ కమిషన్ అధ్యయనం సాగిస్తున్నది.

## దళితులపై తెదేపా ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి



పెదగంట్యాడ: రాష్ట్రం లోని దళితులపై తెదేపా అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని, దళితులకు తగిన న్యాయం చేసేవరకు వైకాపా పోరాటం చేస్తుందని గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం గాజువాక వైకాపా కార్యాలయంలో ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ, బుధవారంనాడు సిటీ వైకాపా కార్యాలయంలో జరగనున్న జిల్లా కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యైన కమిటీ సభ్యులు విచ్చేనున్నట్లు తెలిపారు.

విశాఖ జిల్లాలోని ఉన్న దళితులు, దళితులకు సంబంధించిన భూ కుంభకోణాలపైన, దళిత మహిళలపై జరిగిన దౌర్జన్యంపైన, దళితుల సమస్యలపైన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దళితులకు అందుతున్నాయా? లేదా అన్న సమస్యలపై అధ్యైన కమిటీ దృష్టికి తీసుకువెళ్ళేందుకు, మెనెఫెస్టోలో పెట్టడానికి సమావేశం జరుగుతున్న సందర్భంగా గాజువాకలోని అన్నివార్డులకు చెందిన దళితులు, ఎస్సీ సెల్ కార్యకర్తలు హాజరు కావాలని, ఆ సమావేశానిక జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మార్డపూడి పరదేశి, కొల్లి దేముడు, కటికల కల్పన, కాకినాడ పెంటారావు, యడ్ల సుధాకర్, కొల్లి ఈశ్వరరావు, కాకర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తుల జీవితాలు యువతకు స్ఫూర్తిదాయకం

విజయనగరం : రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాస్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఆయన శుక్రవారం పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగనిరతి రాష్ట్ర ప్రజలకు ఆదర్శప్రాయమన్నారు. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి సర్వదా పూజ్యనీయుడని పేర్కొన్నారు. త్యాగ మూర్తుల జీవితాలు నేటితరం యువతకు స్ఫూర్తిదాయ కమన్నారు. నాడు ఎందరో ప్రాణాలను అర్పించి దేశం కోసం, రాష్ట్రం కోసం పాటుపడితే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. మన దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్న పాశ్చాత్య విష సంస్కృతిని ముక్తకంఠంతో ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వెత్సా సత్యనారాయణ మూర్తి, ప్రతినిధులు కె.ఎస్.ఎన్.మూర్తి, మండవిల్లి వెంకటరాజు, డిమ్స్ కంప్యూటర్స్ రాజు, ఎంసిహెచ్ గుప్త, ఎ.వి.ఎస్.శేఖర్‌తో పాటు సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## గాజువాకలో సందడి చేసిన సినీనటి పాయల్‌ఘోష్



గాజువాక: ప్రయాణం చిత్రంలో నటించిన సినీనటి పాయల్ ఘోష్ గాజువాకలో సందడి చేసింది. గాజువాక లోని ఒక ప్రవేట్ షోరూంను ఆమె శుక్రవారం ప్రారంభించారు. సినీనటి ఫాయల్ ఘోష్ రాకతో గాజువాకలో సందడి నెలకొంది.

ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో పెద్దఎత్తున పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించి మంచి హిట్‌ను ఇచ్చారని అన్నారు. ప్రయాణం చిత్రంలో నటించడం చాలా ఆనందానిచ్చింది. తెలుగు ప్రేక్షులు, అభిమానులు ఇదే అభిమానాన్ని తనపై ఎల్లప్పుడూ ఉంచాలని కోరారు. మరో రెండు చిత్రాలలో నటించబోతున్నట్లు తెలిపారు.

## తెలుగువారి త్యాగ నిరతికి ప్రతీక పొట్టి శ్రీరాములు

### లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ

విజయనగరం:తెలుగువారి త్యాగనిరతికి ప్రతీక పొట్టి శ్రీరాములు అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శారదా విద్యాపీఠంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 1952 అక్టోబర్ 19వ తేదీన మద్రాసులో వీరభద్రన్ వీధిలో బులుసు సాంబమూర్తి నివాస భవనంలో నిరాహార దీక్షను ప్రారంభించి 58 రోజుల పాటు కొనసాగించి ప్రాణాన్ని తృణప్రాయంగా విడిచిపెట్టిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని, నేటియువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ప్రాణ త్యాగం వలననే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తెలుగువారందరూ ఆయనకు కృతజ్ఞులై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో తొలుత లోక్‌సత్తా బాబ్జీ, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ,ఎం సుభద్రా దేవి, గిరిజా ప్రసన్న, పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె వి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవన సముదాయాన్ని ప్రారంభించనున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి

విజయనగరం : పార్వతీపురం డివిజన్ కేంద్రంలో నిర్మించిన కోర్టు భవన సముదాయాన్ని ఈనెల 17న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ప్రారంభిస్తారని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఆలపాటి గిరిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి 17వ తేదీ ఉదయం 10.30 గంటలకు పార్వతీపురంలో కోర్టు భవన సముదాయాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.రజని, డా.జస్టిస్ బి.శివశంకర్‌రావు తదితరులు పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు పార్వతీపురం నుండి బయలుదేరి విశాఖ పట్నం వెళతారు.

## బాధితులకు రేషన్ పంపిణీ

కొయ్యూరు : మండలంలోని జాజులబంద గ్రామంలో గురువారం అగ్నికి 13 గృహాలు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు రేషన్, సరుకులు, వంట పాత్రలు, రెండు జతల దుస్తులు, దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేశామని ఎంపిడిఒ జెజె.ఇమ్మానుయేల్ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ఈశ్వరమ్మతో కలిసి గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ ఆదేశాలతో గ్రామాన్ని సందర్శించామని తెలిపారు. గృహాలు మంజూరుకు ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నారన్నారు.

## సమకవి సమయం

### 'గుంటూరు గుంటడు'

ఒర్ర, ఒర్ర గున్నడు
చీమ మిరపకాయ లా గున్నడు
వళ్లు విరుస్తున్నడు
గుంటూరు గుంటడు
ఏ గోతిలో పడ్తడో!
చదువు కొమ్మని కాలేజికి పంపిస్తే;
చదువు పిచ్చ లేకుండా!
పిట్టలను వలవేస్తుంటడు.
విజల్ వేస్తుంటడు
కన్ను కొట్టి, కొంటి చేష్టలు చేస్తుంటాడు ...॥ఒర్ర॥
గుంట కన్పిస్తే గుద్దుకొని వెల్తడు
ఎనెన్ని ట్రిక్కులు ప్లే చేస్తూ;
ఒళ్లు తగలాలని చూస్తడు
అమ్మవారి గుడియైనా!
దేవుడి గుడియైనా! లెక్కచెయ్యిడు
అదే ధ్యాసలో ఉంటడు
పెద్దలు ప్రక్కనున్నా!
భయభక్తులుండవు ...॥ఒర్ర॥
అలాంటోడికి;
పెళ్లైన మరుచటి రోజే; అధిక
ఆషాడం తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
అత్తోరికి చెప్పకుండా కన్నోరింటికి
కన్నోరికి చెప్పకుండా అత్తోరింటికి
తిరుగులు మరుగులు చేసే పిచ్చ పెళ్లం
తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
పెళ్లమని చెయ్యివేస్తే;
లింగి పట్టి లాగి లంగడి చేస్తే ఉంటది... ఉంటది
గృహ హింస చేస్తున్నడని
జైల్‌లో పెడ్తే ఉంటది... ఉంటది ...॥ఒర్ర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293


## పంచాంగం


మాసం : ఫాల్గుణ ; తిథి: అమావాస్య సా.6.18; పూర్వాభాద్ర రా.7.30; తె.వ.5.22ల

శనివారం 17-03-2018

a **మేషం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమ నించండి. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. b **వృషభం** : వృత్తి పరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసు కుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహ రించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. c **మిథునం** : తలపెట్టిన పనులు వేగ వంతమ వుతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. బ్యాంక్ వ్యవహా రాలలో మెళకవ వహించండి. d **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరు త్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యా లపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. f **కన్య** : విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. g **తుల** : రవాణా రంగాలలోని వారికి చికాకులు తప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విష యంలో పునరాలోచన చాలా అవసరం. h **వృశ్చికం** :వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించ వలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. i **ధనుస్సు** : విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. j **మకరం** : నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించినను కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. అయినవారితో ఉల్లా సంగా గడుపు తారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. L **మీనం** : విందు వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

## శేషశయనా... అనంత పద్మనాభ






శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవత రించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందల సంవత్స రాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంత మైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం.

స్వామిని పూజించిన బలరాముడు

ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో వుంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వా రుల్లో ఒకరైన నమ్మళ్వారు అనేక రచనలు చేశారు. కలియుగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్స రాల నుంచి ఆలయం నిత్యపూజలు అందు కున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

అనంతశయన మహత్య

అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విషు? భక్తుడు వుండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి వుండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో వుండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో వుండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అద ృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వ ృక్షం నేలపై పడి శ్రీమహావిషు?వుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణు భక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి**

స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరు నెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## హోదా కోసం ఎంతటి పోరతనికైనా సిద్ధం




విశాఖపట్నం : ప్రత్యేక హోదా కోసం నిరంతర పోరాటం చేస్తున్న వైఎస్సార్సీపీ విభజన నాటి నుండి దానికే కట్టుబడి ఉందని విశాఖ పార్లమెంట్ అద్యక్షులు తైనాల విజయ కుమార్ అన్నారు. శుక్రవారం నగర కమిటీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రజా దేవాలయమైన పార్లమెంట్ లో అప్పటి ప్రధాని మన్మోహన్ చేసిన ప్రకటన, విభజన చట్టం లో పొందుపరచిన హామీలు అప్పటి సభలో ఉన్న అన్ని పార్టీలకు తెలుసుఅన్నారు. ఆ హామీలకు అన్ని పార్టీలు అనుకూలంగా ఉండగా కేవలం బీజేపీ తో పాటు దాని మిత్రపక్షమైన టీడీపీ లు మాత్రమే సానుకూలంగా లేవు అన్నారు. హామీలలో ప్రత్యేక హోదా పై కేంద్ర కేబినెట్ ఆమోదించింది. అలాగే ప్రణాళికా సంఘానికి పంపింది కూడా అయితే విభజన తరువాత అధికారం లోకి వచ్చిన బీజేపీ నీతి అయోగ్ అంటూ అమలు చేయలేము అని నాటకాలు అదిందన్నరు. అధికార పార్టీల నాటకాలు ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విభజన లో నష్టపోయిన మనకు ప్రత్యేక హోదా ఒకటే సంజీవని అని తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు చెబుతుంటారు అని అన్నారు. ప్రత్యేక హోదా వల్ల పరిశ్రమలు అధికంగా వస్తాయని అన్నారు. విభజన హామీలు అమలు చేయాలన్నదే తమ పోరాటమని అన్నారు. ఆ నాడు ప్రత్యేక హోదా కోసం మాట్లాడితే అపహస్యం చేసిన చంద్ర బాబు నాయుడు నేడు ప్రత్యేక హోదా కోసం పోరాడాలి అనడం గమనించాలన్నారు.

రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఏ ప్రభుత్వం మీదైనా పోరాటం చేసే దమ్ము జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లోని వైఎస్సార్సీపీ కే ఉందని ఆయన చెప్పారు. కేంద్రం పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తమ ఏంపి లు రాజీనామాలకు సైతం సిద్ధం గా ఉన్నారని అన్నారు. అంతటి తెగువ టిడిపి కి ఉందా అన్ ఆయన ప్రశ్నించారు. అమర జీవి పొట్టి శ్రీ రాములు వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా పార్టీ అధ్యక్షులు తైనాల విజయకుమార్, సమన్వయకర్త త్రిప్పల నాగిరెడ్డి, కోలా గురువులు విజయ నిర్మల, సత్తి రామకృష్ణ రెడ్డి, ఉషాకిరణ్, చంద్ర మౌళి, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్‌రెడ్డి , కోస్తా ఆంధ్ర మైనారిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతి వేడుక

గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ (అర్ఐఎన్ఎల్) యాజమాన్యం ఆద్వర్యంలో ఉక్కునగరంలో అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్(పర్సనల్) కె.సి.దాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను తెలుగు ప్రజలు మర్చిపోరని అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు అక్టోబర్ 19, 1952సంలో తెలుగు రాష్ట్రం ఆవిర్భావం కోసం నిరాహారదీక్ష కొనసాగించి, డిసెంబర్ 15, 1952సంలో అమరత్వం పొందారని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ జి.యం పి.కె.మహాపాత్ర, ఇతర ఉన్నతాధికారులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్, యూనియన్స్, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## 18న శ్రీక్షేత్రమ్‌లో ఉగాది వేడుకలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో ఈ నెల 18న ఆదివారం నాడు ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నామని దేవాలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు అన్నారు. శుక్రవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. విళంబినామ నూతనసంవత్సర శుభాకాంక్షలతో ప్రముఖ వేదపండితులు ప్రసాదుచే పంచాంగ పఠనం ఉంటుందని వ్యాపార అభివృద్ధికి, విజయాల కోసం నూతన పుస్తకాలకు ముహూర్త సమయం నిర్ణయించి ప్రత్యేక పూజలు చేస్తారని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే రోజున అష్టలక్ష్మీ ఐశ్వర్య వేంకటేశ్వరస్వామికి పూలంగి సేవ శ్రీరామ సంగీత నృత్య కళానిలయం వారిచే సంకీర్తనామృతం ఉంటుందని అన్నారు.

# బాలల హక్కుల ప్రజాధ్వని



మాట్లాడుతున్న రమణమ్మ

నర్సీపట్నం : కళాప్రియదర్శిని నిర్మాణ మహిళథా మండలి సమావేశం మందిరంలో బాలల హక్కుల ప్రజాధ్వని జిల్లా పాలక వర్గ సమావేశం కోశాధికారి కంట్రెడ్డి రమణమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ప్రజాధ్వని జిల్లా కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి, మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో చాలా మంది పిల్లలు రక్త హీనతకు గురై అనా రోగ్యాలతో బాధపడుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై స్థానిక మండలాల సంస్థలతో సర్వే చేయించి ఒక నివేదికను జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సక్రమంగా లేక బాలికల విద్యకు దూరమవుతున్నారని, వీటిని అధికమించాలంటే స్థానికంగా ఉన్న కమిటీల బలోపేతం అయి సమస్యలపై స్పందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు, ప్రగతిసిరి కోఆర్డినేటర్ జి.శ్రీనివాస్, నవ నిర్మాణ సమితి కార్యకర్తలు రమణమ్మ, చక్రమ్మ పాల్గొన్నారు.

# అన్యాయం చేసిన వారిని వదిలి.. పోరాటం చేసే వారిపై విమర్శలా?


## పవన్ తీరుపై లోకేష్ యువసేన నిరసన




అమలాపురం : ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా విషయంలో ఆంధ్రు లకు అన్యాయం చేసిన వారిని వదిలి పెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పైన, యువ నాయకుడు లోకేష్ పైన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విమర్శలు చేయడం శోచనీయమని తూర్పుగోదావరి జిల్లా లోకేష్ యువసేన నిరసన వ్యక్తం చేసింది. జిల్లా లోకేష్ యువసేన అధ్యక్షుడు కర్రి సంతోష్ నాగిరెడ్డి అధ్యక్షతన అమలాపురంలో యువసేన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ నాగిరెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల్ని అన్యాయంగా విభజించి ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ అన్యాయం చేస్తే, ఆ అన్యాయాన్ని సరిదిద్దేందుకు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పి ఇవ్వకుండా బిజెపి మోసం చేసిందని మండిపడ్డారు. అయితే గుంటూరులో నిర్వహించిన సభలో ఎక్కడా పవన్ కళ్యాణ్ కాంగ్రెస్‌ను గానీ, బిజెపిని గానీ తప్పుపట్టకుండా కేవలం చంద్రబాబును, లోకేష్‌ను విమర్శించడానికి ఆయన ప్రాధాన్యతనిచ్చారని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలుగుదేశం ప్రభుత్వంతో కలిసి రాకుండా ప్రభుతాన్నే తప్పుబట్టడం ఆశ్చర్యం కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. లోకేష్ అవినీతికి పాల్పడుతున్నారని పవన్‌కళ్యాణ్ ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఉన్నత చదువులు చదువుకుని, కోట్లాది రూపాయల టర్నోవర్‌తో ఉన్న వ్యాపారాలను వదులుకుని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌లపై చేసిన విమర్శలను పవన్ వెనక్కు తీసుకోవాలని, లేకుంటే లోకేష్ యువసేన ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లోకేష్ యువసేన ఉపాధ్యక్షులు రజా అబ్బాస్, బోళ్ళ వెంకటరమణ, ప్రచార కార్యదర్శి పెండ్యాల సీతారామ్, కార్యదర్శులు బొమ్మిడి ఉమామహేశ్వరరావు, కాసా నాగ మల్లేశ్వరరావు, రెడ్డి బాలకృష్ణ, యాళ్ళ కుమార్, జోగి చక్రవర్తి, కొప్పిశెట్టి రమణకుమార్, వెంకటేశ్వరరావు (ఎన్టీఆర్) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో

# దండుమారమ్మ పూజా మహెూత్సవాలు



విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి మూడు రోజుల పాటు శ్రీ దేవీ దండుమారమ్మ మహెూత్సవాలను నిర్వహించనున్నట్లుగా శ్రీదేవీ దండుమారమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. విజయ నగరం పట్టణం కంటోన్మెంట్ పోలీసు బారెక్స్ ఆవరణలోగల దండుమారమ్మ ఉత్సవాలను ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిం చేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 18న ఉదయం ఆలయ ప్రాంగ ణంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు. అదే రోజు దండుమారమ్మ ఆలయంలో వినాయక పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, కలశ స్థాపన, సహస్ర కుంకుమార్చన, చండీ పారాయణ, విశేష హెూమంలు, నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించనున్నారు.

19న కుంకుమ పూజలు, 20 అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని సాయంత్రం 5 గంటలకు చిత్ర, విచిత్ర వేషాలతోను, సాము గారడీలతో, బిందెల డ్యాన్స్, కోలాటాలు, ప్రత్యేక కాళికా వేషముతో అద్భుతమైన బాణాసంచాతో ఊరేగింపు నిర్వహించనున్నట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. 18వ తేదీ రాత్రి సీతారామ కళ్యాణం బుర్రకథను, 19న క్రియేటర్స్ డ్యాన్స్ బేబి డ్యాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను, ఈ నెల 24న మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించనున్నట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## హెచ్చరిక బోర్డులు లేక

# తరచూ ప్రమాదాలకు గురౌతున్న వాహన చోదకులు



అరకులోయ : అరకులోయ నుండి లోతేరు మారుమూల గ్రామాలకు ప్రభుత్వం చేపట్టిన రోడ్డు నిర్మాణంలో గుత్తేదారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాకపోకలు సాగిస్తున్న వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురౌతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు సకాలంలో కల్వర్టు పనులు చేపట్టకపోవడం వలనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనే ఈ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధిత శాఖ ఇంజనీరింగ్‌శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వలనే పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలు ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతేకాకుండా మండలంలో జరుగుతున్న మారుమూల గ్రామాల సౌకర్యం కొరకు చేపట్టిన రోడ్డు పనులు జరుగుతుండడం వల్ల ఆయా గ్రామాలకు చేరుకునే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. అయితే మారుమూల గ్రామాల్లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు ఆయా సంబంధితశాఖ ఉన్నత అధికారులు పర్యవేక్షణ తూతూ మంత్రంగా చేస్తుండటంతో గుత్తేదారులు ఇష్టా రాజ్యంగా పనులను నెమ్మదిగా సాగుతున్నాయని ఈ ప్రాంత వాసులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధి. కారులు దృష్టి సారించి రోడ్డు నిర్మాణ పనులు హెచ్చరిక బోర్డుతో ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## సన్‌స్కూల్‌లో ఉగాది సంబరాలు

భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్ ఉగాది సంబరాలు గణంగా జరిగాయి. సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు విద్యార్థులతో జ్యోతి ప్రజల్వన చేసి ప్రారభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల ప్రదర్శన చేసిన నరసింహ స్వామి, అమ్మవారి వేషదారణలు విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతగానో ఆహ్లాదపరచాయి, సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది యొక్క విశిష్టతను చిన్నారులకు అర్ధమయే రీతిలో తెయజేశారు.

## కృష్ణాపురం గ్రామంలో దళిత తేజం



భీమునిపట్నం : పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో దళిత తేజం కార్యక్రమం జరిగింది. దళిత తేజం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు అనంతరం దళిత వాడలో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో భీమిలి మండల భీమిలి ,పద్మనాభం మండలాల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు గారు, కె.నగేష్ ,జెడ్పీటీసీ దామోదరరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, ఏ.ఎం.సి.వైస్ చైర్మన్ గొర్రిపాటి. పెద్ద ఎర్రి నాయుడు, యరబాల అనిల్ ప్రసాద్,వజ్ర కుమార్ రాజు దళిత నాయకులు పాల్గొన్నారు.

## విపత్తులు జరిగేటపుడు

# ఆత్మస్థైర్యాన్ని కోల్పోరాదు

విజయనగరం : ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు జరిగేటప్పుడు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా చురుకుగా వ్యవహరించి ఇతరుల ప్రాణాలను కాపాడాలని జ ఆతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఎ.యు. ప్రాంగణంలో జరుగుతున్న మూడురోజుల విపత్తు నిర్వహణ - ప్రధమ చికిత్స అనే అంశంపై శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పరోపకారమే ప్రధమ కర్తవ్యంగా భావించి ఇతరుల ప్రాణాలను రక్షించాలని డా.సూర్యనారాయణ పిలుపునిచ్చారు.

యువజన సర్వీసులశాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అగ్నిమాపక దళశాఖ, జాతీయ సేవాపథకం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మూడురోజుల శిక్షణా కార్యశాలలో వరదలు, తుఫాన్ మొదలైనవి వచ్చినప్పుడు రక్షించే విధానాలు, అందుబాటులో ఉన్న సామాగ్రితో ఏవిధంగా విపత్తు నివారణ చెయ్యాలి అనే అంశాలనుశ్రీన ప్రయోగపూర్వకంగా వివరించారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్స్‌గా వి.చంద్రినాయుడు, బి.రామకృష్ణారావులు వ్యవహరించగా రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ డి.గౌరీశంకర్, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న

## దుర్గాలమ్మ ఆలయ రసవర్గముల వేలం

విశాఖపట్నం: పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 19వతేదీ ఉదయం 11 గంటలలోగా రసవర్గములు కిరాణా సామగ్రి, బియ్యం, శానిటరీ వస్తువులు, వగైరాలు సరఫరా చేసిన నిమిత్తం సీల్డు టెండర్లు కోరినట్లు ఆలయ ఈఓ పి.వి.ఎ.వి.ఎస్.భానురాజా అన్నారు. టెండరు షెడ్యూలు ఈనెల 13 నుండి 19వతేదీ వరకు దేవస్థానం కార్యాలయంలో విక్రయించబడును. ఈ ఏడాది ఏప్రిల్ 1నుండి వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఆయా వస్తువుల సరఫరా నిమిత్తం వేలం పాట వేస్తున్నారు. ప్రథమ ధరావత్తుగా 20 వేలు చెల్లించాలి. టెండరు షెడ్యూలు ఖరీదు 100 రూపాయలు. 19వతేదీ మధ్యాహ్నం 11 గంటలకు టెండరుదారు సమక్షంలో టెండర్లు తెరుస్తారు. పూర్తి వివరాలకు 9701046668 నెంబరుకు ఫోన్ చేయగలరు.

## పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శుక్రవారం నర్సీపట్నం పాలఘాట్ సెంటర్‌లో పలువురు ఆయన విగ్రహానికి నివాళ్లు అర్పించారు. నర్సీపట్నం వాసవీ క్లబ్ సభ్యులు పాలతో అభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెలగా నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు టి.అయ్యప్ప, ఎస్.సతీష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 18న

## గవర ప్రతినిధుల సభ

విశాఖపట్నం : మిని ప్రపంచ గవర ప్రతినిధులు సభ ఈనెల 18వ తేదీన సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో నిర్వహించనున్నట్లు గవర ప్రపంచం ఛైర్మన్ ఏ.వి.రమణ అన్నారు. డాబాగార్డెన్స్ దరి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటలకు కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ సంస్థ గవర కుటుంబీకులతో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ అని అన్నారు. దీని ద్వారా గవర జాతీయులతో పాటు సమాజానికి సేవ చేయాలన్నా ఉద్ధేశ్యంతో ప్రారంభమైందన్నారు. గ్రూపు డీ నుండి గ్రూప్ ఏకు గవరీయులను చేర్చుతామని చంద్రబాబు ఇచ్చిన హామీను నేరవేర్చాలన్నారు. ఇతర జాతులవారికి ఆదర్శంగా వుండే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటకు జరగనున్న సభకు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి ప్రతినిధులు వచ్చారని అన్నారు.

# హెూంగార్డ్ మృతికి ఆర్థిక సాయం

విజయనగరం : పోలీసుశాఖలో హెూం గార్డ్‌గా పనిచేస్తూ అనారోగ్యకారణిలవల్ల గత ఏడాది అక్టోబర్ 14వ తేదీన మృతిచెందిన ఆల్తి కిరణ్‌కుమార్ కుటుంబానికి హెూంగార్డ్ సంక్షేమనిధి నుంచి 15వేల రూపాయలు ఆమె తల్లికి అందజేశారు. జిల్లా ఎస్పీ జి.పాలరాజు చేతుల మీదుగా శుక్రవారం తన కార్యాలయంలో ఆమె నగదు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ ఇన్‌చార్జి ఆర్ఐ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

# గ్రామ దేవతలే గ్రామానికి రక్ష

- యువత ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి
- అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మసుకృతం
- ఉత్తర వైకాపా సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, చంద్రమౌళి



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 37వ వార్డు బర్మాక్యాంపులో వెలసిన శ్రీ నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. జైభారత్ నగర్ గ్రామాధ్యక్షుడు బొగ్గు శ్రీను, వైకాపా 37వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) జైభారత్ నగర్ గ్రామ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు మరింత వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కనుక భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన విశాఖ ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్తలు సత్తి రామకృష్ణా రెడ్డి, సనపల చంద్రమౌళి ముందుగా నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అన్నసమారాధనకు నగరంలోని అన్ని ప్రాంతాలనుంచి భక్తులు సుమారు 10 వేల మంది పైచిలుకు హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం వైకాపా సమన్వయ కర్తలు సత్తిరామకృష్ణా రెడ్డి, సనపల చంద్రమౌళి మాట్లాడుతూ నూకాంబికా అమ్మవారు గ్రామ దేవతగా కొలువైనాటి నుండి భక్తులకు కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కొలుస్తున్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్న వేదోక్తి ప్రకారంగా ఎవరికి కష్టం కలిగినా, నష్టం వచ్చినా, సుఖసంతోషాలలోనూ అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పండగకు గ్రామ ప్రజలు, విశాఖ వాసులు, రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ విదేశాలలో స్థిర నివాసమేర్పరుచుకున్న ప్రాంతీయులు సైతం కొత్త అమావాస్య పండుగకు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటున్నారని అన్నారు.

ఇందులో భాగంగా ఇదే ప్రాంతానికి చెందిన పాలమరశెట్టి మాధవ కిషోర్ (ఎన్ఆర్ఐ) అమ్మవారిపైగల భక్తిభావాలను చాటుకునేందుకు ఈ అన్న సమారాధనకు సుమారు 1000 (వెయ్యి) కేజీల బియ్యాన్ని సమర్పించారు.

అలాగే ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని బొడ్డేటి నాగేశ్వరరావు తెలియజేశారు.



## అమావాస్య జాతరకు విస్తృత ఏర్పాట్లు

### ఉదయం అమ్మవారి జాతర, సాయంత్రం భక్తుల అగ్నిగుండ ప్రవేశం

### భక్తులు సమన్వయం పాటించాలి : బొగ్గు శ్రీను



నేడు అమ్మవారి పండగను పురస్కరించుకుని ఉదయం నుండి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకములు ఘనంగా నిర్వహించి అనంతరం విశేష వస్త్ర, స్వర్ణ ఆభరణ అలంకరణ గావించనున్నట్లు జైభారత్ నగర గ్రామాధ్యక్షుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ బొగ్గు శ్రీను ఒక ప్రకటనలో తెలియజేశారు. సాయంత్రం మాలధారులు, శూలధారులు, భక్తులు అందరూ భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేస్తారని తెలియజేశారు. భక్తులు అగ్నిగుండ ప్రవేశం వద్ద తొందర పడవద్దని, సంయమనం పాటించాలని అన్నారు.

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు, రామ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులకు కావలసిన సేవలందిస్తారని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం జరిగిన ఉత్సవం, అన్నదాన కార్యక్రమంలో వార్డు వైకాపా మహిళా నాయకురాలు బొడ్డేటి అనూరాధ, ఆర్.జే. మోహన్ రావు, కాండ్రేగుల శివ అప్పారావు, కల్యాణ్ శ్రీను, పుక్కళ్ల ప్రసాద్, అడపా గణేష్, కిట్టు, బంగారు కృష్ణ, పిల్లి రాజు, పాలమర శెట్టి గోపి, పాలమరశెట్టి గణేష్, టి. పద్మ, టి. ప్రసాద్, ఎన్. నాగేశ్వరరావు మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు, రామ్ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు పలువురు ఆధ్యాత్మిక సేవా కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# చిత్రభాను

## రివ్యూ: కిరాక్ పార్టీ



హ్యాపీడేస్ చిత్రం నుంచి మొన్న విడుదలైన కేశవ సినిమా వరకు తనలోని విభిన్న కోణాలను కనబరుస్తూ నటుడిగా ఒక్కోమెట్టూ ఎదగుతూ వస్తున్నారు నిఖిల్. ఇప్పుడు కిరాక్ పార్టీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కిరిక్ పార్టీకి ఇది రీమేక్‌గా వచ్చింది. టీజర్‌తో మంచి టాక్ అందుకున్న ఈ చిత్రం ఏ మేర ఆకట్టుకుంది? టైటిల్‌కు తగ్గట్టే కిరాక్ పుట్టించిందా? చూద్దాం.

కథేంటంటే: కృష్ణ(నిఖిల్)అనే ఇంజినీరింగ్ విద్యార్థి కథ ఇది. నాలుగేళ్లలో కాలేజీ జీవితంలో ఎదురైన అనుభవాలు, అతని జీవితంలోకి వచ్చిన ఇద్దరు అమ్మాయిలు, పరీక్షలు, కాలేజీలో ఎన్నికలు.. ఇవన్నీ కలిసిన ప్రయాణమే కిరాక్ పార్టీ. వీటన్నింటినీ దాటుకుని కృష్ణ ఇంజినీరింగ్ పట్టాతో బయటికి వెళ్లాడా? ఈ ప్రయాణంలో అతను ఏం నేర్చుకున్నాడు? అన్నది తెరపై చూడాలి.

**ఎలా ఉందంటే:** హ్యాపీ డేస్, త్రీ ఇడియట్స్, ప్రేమమ్ ఈ లక్షణాలన్నీ కథలో కన్పిస్తుంటాయి. వాటి నుంచి స్ఫూర్తి పొంది రాసుకున్న కథలా అనిపిస్తుంది. దర్శకుడు దాదాపు కన్నడ మాతృకను ఫాలో అయిపోయాడు. తొలి సగం కాలేజీ సన్నివేశాలతో సరదాగా గడిచిపోతుంది. జూనియర్లు, సీనియర్ల మధ్య గొడవలు, ర్యాగింగ్‌కు ఫ్రెండ్‌షిప్‌కు సంబంధించిన సన్నివేశాలు కాలేజీ కుర్రాళ్లకు బాగా నచ్చుతాయి. మీరా(సిమ్రన్) అనే పాత్ర ఎంట్రీతో కథలో ఎమోషనల్ టచ్ వస్తుంది. విశ్రాంతికి ముందు వచ్చే సన్నివేశాలన్నీ కాస్త భావోద్వేగంగా సాగుతాయి. కృష్ణ పాత్ర రెబెల్‌గా మారడానికి ఆయా సన్నివేశాలే కారణమవుతాయి. ద్వితీయార్థం మొత్తం నిఖిల్‌లోని హీరోయిజాన్ని బయటికి తీసే ప్రయత్నం చేశారు. యాక్షన్ ఎపిసోడ్స్ ఎక్కువై వినోదం ప్రాధాన్యత తగ్గింది. పతాక సన్నివేశాలకు ముందు కథ మళ్లీ గాడీలోకి వస్తుంది. కృష్ణ తన లక్ష్యం తెలుసుకుంటాడు. క్లైమాక్స్ హ్యాపీడేస్‌ను తలపిస్తుంది. స్నేహితులంతా ఒక్కటైపోవడం, వాళ్ల మధ్య గొడవల్ని పక్కన పెట్టడం ఇవన్నీ ఎమోషనల్‌గా టచ్ చేసేవే. మొత్తానికి దర్శకుడు ఒక కథను కాలేజీ కుర్రాళ్లకు నచ్చేలా తెరకెక్కించగలిగారు.

**ఎవరెలా చేశారంటే:** నిఖిల్ పాత్ర రెండు షేడ్స్‌లో సాగుతుంది. తొలి సగం చాకొలెట్ బాయ్‌లా కనిపిస్తే ద్వితీయార్థం మాస్ లుక్‌తో కన్పిస్తారు. రెండు షేడ్స్ చాలా బాగా పండించారు. మీరా దూరమయ్యే సన్నివేశంలో అతని నటన ఆకట్టుకుంటుంది. కథానాయికలు ఇద్దరివీ మంచి పాత్రలే. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలకు భిన్నంగా సాగాయి. సంయుక్త హెగ్డే, సిమ్రన్ వారి పరిధిమేరకు నటించి ఆకట్టుకున్నారు. స్నేహితుల బ్యాచ్‌లో దాదాపు అందరూ కొత్తవారే.

అయినా వారి పాత్రలను సమర్థవంతంగా పోషించారు. సాంకేతికంగా చూస్తే కథలో వైవిధ్యమేమీ లేదు. కొన్ని సన్నివేశాలను అల్లిన విధానం మాత్రం ఆకట్టుకుంటుంది. పాటలు సందర్భానికి తగ్గట్టుగా ఉన్నాయి. నేపథ్య సంగీతానికి మంచి మార్కులు పడతాయి. ద్వితీయార్థం నెమ్మదించింది. నిడివి కూడా ఎక్కువే. అక్కడ కూడా వినోదం ఉండేలా చూసుకుంటే బాగుండేది. కెమెరా, సంభాషణలు, స్క్రీన్‌ప్లే ఇలా ఏ రకంగా చూసుకున్నాకొత్తదనం లోపించినట్లు కనిపించింది.



---

# పవన్‌కు గుణపాఠం తప్పదు

### హోదాకోసం ఆమరణ నిరాహారదీక్ష ఉగాదినాడే ప్రారంభించాలి

### తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హితవు



విశాఖపట్నం : ఆకాశం మీద ఉమ్మేయడం మూర్ఖత్వమని తెలియని రాజకీయ అజ్ఞాని.. మోడీతో కుమ్మక్కు అయితే పవన్‌కు గుణపాఠం తప్పదు అని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజెఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. నాడు ప్రజారాజ్యం పార్టీ పెట్టి ఎందరో అమాయక అభిమానులు జీవితాలతో ఆడుకున్న నీవు మరియు మీ అన్న చిరంజీవి దోషులు కారా? ప్రజారాజ్యంపార్టీ మీ అన్న ఎన్ని వందలకోట్లకు అమ్ముకున్నాడో ఎందుకు చెప్పడం లేదెందుకని? ఎ.పి.లో జనం మొత్తం కేంద్రం మీద యుద్ధం ప్రకటిస్తే నీవు కేంద్రాన్ని పల్లెత్తి మాట అనకుండ టిడిపి మీద దాడి చేయడం అమానుషమన్నారు. ప్రజారాజ్యం పార్టీ పేరుతో ఆ రోజు ఓట్లు చీల్చి టిడిపిని దెబ్బ తీశారు. ఇప్పుడు అదే ఆలోచనలో పావులు కదుపుతున్నావు. ఎవరు ఆటలో పావుగా మారావో అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కేంద్రాన్ని నిలదీస్తావని వచ్చిన జనాల్లో సగం టిడిపివారు ఉన్నారని తెలుసా? అని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రశ్నించారు. నీ సినిమా డైలాగులకు నీ పిచ్చి ఫ్యాన్స్ సంతోషపడతారేమో కాని, కడుపు మండిన ఎ.పి. ప్రజల కోసం అమర నిరాహార దీక్ష ఉగాదినాడు చేయమని రామ్ హితవు పలికారు.

## నానో సాంకేతికత అనువర్తనాలు అపారం

### రిజిస్ట్రార్ ఆచార్య వి .ఉమామహేశ్వర రావు

ఆంధ్ర విశ్వవిద్యాలయం : నానో సాంకేతికత అనువర్తనాలు అపారమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇ క్లాస్‌రూమ్‌లో నిర్వహించిన నానో సైన్స్, నాటో టెక్నాలజీ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో టెక్నాలజీ ప్రాధాన్యత గుర్తించి వర్సిటీలో ప్రత్యేకంగా నానో టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధితోనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. నీటి వృధా, వీధిదీపాల నిర్వహణకు సెన్సార్‌లు వినియోగించడం వృధా నియంత్రణ చేయడం జరుగుతోందన్నారు.

ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య కె.రఘు బాబు మాట్లాడుతూ నిర్మాణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ప్రజలకు ఆనందం అందించే దిశగా సాంకేతికత అభివృద్ధి ఉండాలన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య కిశోర్ బాబు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి కలిగించడం సదస్సు ప్రధాన ఉద్దేశమన్నారు.

ఆచార్య బి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఆరోగ్య సంబంధ, సామాన్య రంగాలలో నానో టెక్నాలజీ వినియోగిస్తున్నారన్నారు.

జెఎన్‌టియూహెచ్ ఆచార్యులు డాక్టర్ ఆర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అభ్యసన విధానాన్ని ఆస్వాదించాలన్నారు.

# మార్కెట్లకు రాజకీయ సెగ



ముంబయి: దేశీయ రాజకీయాల సెగ స్టాక్‌మార్కెట్లను కూడా తాకింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంతో తెదేపా తెగదెంపులు చేసుకున్న విషయం తెలిసిందే. కూటమి నుంచి వైదొలిగిన అనంతరం ప్రభుత్వంపై తెదేపా అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా దేశమంతా రాజకీయ వేడి మొదలైంది. ఈ ప్రభావం స్టాక్‌మార్కెట్లపై పడింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఆరంభం నుంచే కుదేలవుతూ వస్తున్న సూచీలు.. రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారీ పతనం దిశగా సాగాయి. చివరి గంటల్లో కుప్పకూలిన సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.

అంతర్జాతీయ సంకేతాలు, చమురు, లోహ, ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో శుక్రవారం ఉదయం స్టాక్‌మార్కెట్లు నష్టాలతో ట్రేడింగ్‌ను ఆరంభిం చాయి. 137 పాయింట్ల నష్టంతో 33,548 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఇక తెదేపా అవిశ్వాస తీర్మానంపై దేశీయంగా రాజకీయ వేడి రగులు కోవడంతో సూచీలు మరింత పతనమయ్యాయి. ఒక దశలో 550 పాయింట్లకు పైగా దిగజారిన సెన్సెక్స్ 33,120 పాయింట్ల కనిష్ఠస్థాయికి పడిపోయింది.

చివరకు కాస్త కోలుకున్నా భారీ నష్టాలు తప్పలేదు. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 509 పాయింట్ల కోల్పోయి 33,176 వద్ద స్థిరపడింది.

అటు నిఫ్టీ కూడా నేడు భారీగా కుదేలైంది. 50 పాయింట్ల నష్టంతో 10,300 మార్క్ వద్ద ఊగిసలాడుతూ ప్రారంభమైన నిఫ్టీ మదుపర్ల అమ్మకాల ఒత్తిడితో అంతకంతకూ పతనమైంది. ఒక సమయంలో 170 పాయింట్లకు పైగా నష్టంతో ట్రేడ్ అయిన సూచీ చివరకు 165 పాయింట్లు కోల్పోయి 10,195 వద్ద ముగిసింది.

జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, టాటామోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, భారత్‌పెట్రోలియం, ఏషియన్ పెయింట్స్ షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఒక్కో కంపెనీ షేరు విలువ 3 నుంచి 4శాతానికి పైగా పతనమైంది. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లోనే ముగిశాయి.

# ధోనిని మించిన కెప్టెన్ లేడు : కోచ్



చెన్నై : భారత క్రికెట్ జట్టులో మహేంద్ర సింగ్ ధోని ప్రత్యేకం అని చెప్పాలి. టీమిండియా కెప్టెన్‌గా, జట్టు సభ్యుడిగా భారత్ విజయానికి ఎంతగానో కృషి చేశాడు. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ కోచ్ లక్ష్మీపతి బాలాజీ మిస్టర్ కూల్‌పై ప్రశంసలు గుప్పించారు. జాతీయ మీడియాతో మాట్లాడిన బాలాజీ.. ధోని బౌలర్లకి కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తాడని తెలిపారు. బౌలర్ల సహజ శైలిని దెబ్బతీసేలా ప్రవర్తించడని, వారికి కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చి బౌలింగ్ చేయమంటాడని చెప్పారు. అయితే బౌలర్లు పొరపాట్లు చేస్తుంటే మాత్రం సలహాలు ఇస్తూ.. సరిచేస్తాడని పేర్కొన్నారు. ధోనీ లాంటి గొప్ప కెప్టెన్ సారథ్యంలో బౌలర్లు చాలా విషయాలు నేర్చుకోవచ్చన్నారు. ధోనీ కెప్టెన్సీలో తాను కూడా ఆడానని.. ధోని నుంచి చాలా నేర్చుకున్నానని చెప్పారు. రెండేళ్ల నిషేధం తరువాత చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మళ్లీ ఐపీఎల్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ధోని సారథ్యంలో సీఎస్‌కే జట్టు ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

# కారాగారంలో తొక్కిసలాట.. ఏడుగురు మృతి

బొలీవియా: బొలీవియాలోని ఓ కారాగారంలో అకస్మికంగా జరిపిన తనిఖీల్లో తొక్కిసలాట జరిగి ఏడుగురు ఖైదీలు మృతి చెందగా 25మంది గాయపడ్డారు. కరడుగట్టిన నేరస్తులుండే పాల్మాసోల కారాగారంలో తరచూ ఖైదీలు, జైలు సిబ్బంది మధ్య గొడవలు జరుగుతున్నాయి. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ఆయుధాలు కలిగి ఉన్నారనే సమాచారంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 2,300 మంది పోలీసులు ఓ హెలికాప్టర్ సహాయంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా ఆయుధ సామగ్రి, మత్తు పదార్థాలు, వాటిని తయారు చేసే ముడి సరకు, గంజాయి మొక్కలు వెలుగు చూశాయి. బొలీవియా రాజధానికి 540 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ కారాగారంలో 9000 మంది ఖైదీలు శిక్ష అనుభవిస్తున్నారు. గత వారం జైల్లో ఖైదీలు గొడవ పడి సిబ్బందిని గాయపరచి ఆరుగురు తప్పించుకున్నారు.

వారిలో నలుగురిని పోలీసులు అతి కష్టమ్మీద తిరిగి పట్టుకున్నారు. తరచు ఇలాంటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

## దాణా కుంభకోణంలో
# మరో ముగ్గురు మాజీలు...

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దాణా కుంభకోణం కేసులో రాంచీ సీబీఐ కోర్టు మరో ముగ్గురు మాజీ ఉన్నతాధికారులను నిందితులుగా చేర్చింది. మాజీ బీహార్ అకౌంటెంట్ జనరల్ పీకే ముఖోపాధ్యాయ్, మాజీ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ బీఎన్ ఝా, అకౌంటెంట్స్ ఆఫీస్ మాజీ సీనియర్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్‌లకు సమన్లు జారీ చేసింది. దాణా కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి మేరకు సీబీఐ కోర్టు వీరిని నిందితులుగా చేర్చింది. 1990ల్లో బీహార్ అకౌంటెంట్స్ జనరల్ కార్యాలయంలోని ముగ్గురు ఉన్నతాధికారులపైనా విచారణ చేపట్టాలని లాలూ తన పిటిషన్‌లో కోరారు.

# గిరి వర్శిటీ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి



ఢిల్లీ: కేంద్ర మానవ వనరులశాఖ కార్యదర్శిని మంత్రి గంటా శ్రీనివాసరావు కలిశారు. రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ ఏడాదిలోనే తాత్కాలిక భవనాల్లోనైనా తరగతులు ప్రారంభించాలని వినతిపై తాత్కాలిక భవనాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని రెడ్డిసుబ్రమణ్యం చెప్పారు. ఏపీలో సెంట్రల్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై.. త్వరలో కేబినెట్ ఆమోదానికి నోట్ పంపుతామని రెడ్డిసుబ్రమణ్యం తెలిపారు.

# పవన్ అప్పుడే చెడ్డవాడయ్యాడా?: రోజా



విజయవాడ: వైసీపీ ఎమ్మెల్యే రోజా ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారని విమర్శించారు. జగన్ బీజేపీతో జత కట్టారని అనడం ఎంతవరకు సమంజసమని రోజా మండిపడ్డారు. జగన్ బీజేపీతో జత కడితే... కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టేంత సాహసం ఎందుకు చేస్తారని ఆమె ప్రశ్నించారు. నిన్న మొన్నటి వరకు పవన్ మంచోడు అన్న చంద్రబాబు... పవన్ టీడీపీపై విమర్శలు చేయడంతో చెడ్డోడు అయిపోయారా? అని రోజా ప్రశ్నించారు. ఆర్థిక నేరస్థులు చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ అని, జగన్ కాదన్నారు. ఒకప్పుడు హోదాతో పని లేదన్న చంద్రబాబుతో.. నేడు హోదానే కావాలని అనిపించిన దమ్మున్ననేత జగన్ అని రోజా అన్నారు. టీడీపీ కేంద్రంతో లాలూచి పడిందని రోజా విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు, ఆయన కొడుకు అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించుకుని, రాజధాని భూముల దగ్గర నుంచి, ఇసుక, నీరు చెట్టు.. ఇలా ప్రతిదాంట్లో దోచుకుని విదేశీ టూర్లంటూ అక్కడకు వెళ్లి దాచుకుంటున్నారని రోజా విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి ప్రత్యేక హోదా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆమె విమర్శించారు.

# లోకేష్‌పై పవన్ ఆరోపణలు సరికాదు : విష్ణుకుమార్‌రాజు



అమరావతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంత్రి లోకేష్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ అట్టుడికిపోతోంది. టీడీపీ నేతలతో పాటు బీజేపీ నేతలు కూడా పవన్ వ్యాఖ్యలను తప్పు బడుతున్నారు. ఆధారాలు లేకుండా లోకేష్‌పై పవన్ ఆరోపణలు సరికాదని ఆయన చెప్పారు. ఫాతిమా విద్యార్థులకు టీడీపీ న్యాయం చేయలేదనడం కరెక్ట్ కాదని, ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేశామని చెప్పారు. తమ మంత్రి ఢిల్లీ చుట్టూ తిరిగారని, బీజేపీ చేసిన పనులు చెప్పలేకపోయిందన్నారు. టీడీపీ తమను ప్రజల ముందు దోషిగా నిలబెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక, భూకబ్జాల మీద తాను చేసిన ఆరోపణలపై... సీఎం చంద్రబాబు వెంటనే స్పందించారని గుర్తుచేశారు. జాతీయ రాజకీయాల్లో శూన్యత ఏమీ లేదని విష్ణుకుమార్‌రాజు కొట్టిపారేశారు. సమస్యల పట్ల బీజేపీ వెంటనే స్పందిస్తోందని, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్ త్వరలో ప్రకటించబోతున్నారని వెల్లడించారు. సభలో తాము ఒంటరి పోరాటం చేస్తామని విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు.

# ఏపీకి సాయంపై జైట్లీ కామెంట్!



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ విభజన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందడంపై తెదేపా, వైకాపా కేంద్రంపై అవిశ్వాసం పెట్టిన నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇచ్చేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని పునరుద్ఘాటించారు. ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనంటూ తెదేపా పట్టుబట్టిన నేపథ్యంలో ఇవ్వడం కుదరదని ఇటీవల జైట్లీ ప్రకటించారు. దీంతో కేంద్ర మంత్రివర్గం నుంచి తెదేపా తప్పుకొంది. తాజాగా ఎన్డీయేతో తెగదెంపులు చేసుకుంది. తెదేపా ఈ నిర్ణయం తర్వాత తొలిసారిగా జైట్లీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో సమానమైన ప్యాకేజీ ఇచ్చేందుకు కేంద్రం ఎప్పుడూ సుముఖంగానే ఉంది. కానీ, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఇవ్వడంలేదు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఏపీ నుంచి వచ్చే స్పందన కోసం మేం నిరంతరాయంగా ఎదురుచూస్తున్నాం అని జైట్లీ పేర్కొన్నారు.

ఇటీవల విలేకరుల సమావేశంలో జైట్లీ మాట్లాడుతూ.. విభజన సమయంలో ప్రత్యేక హోదా విధానం అమల్లో ఉన్నందున- ఏపీకి ఆ హోదా ఇస్తామని వాగ్దానం చేశారు. రాజ్యాంగపరంగా ఏర్పాటైన 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా ఎవ్వరికీ ఇవ్వొద్దని సిఫారసు చేసింది. దానికి బదులు రెవిన్యూ లోటు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం ఇచ్చింది. రాజకీయాంశాలు వనరుల పరిమాణాన్ని (క్వాంటమ్ ఆఫ్ మనీని) పెంచలేవు. ఎందుకంటే కేంద్రానికి అయాచిత నిధుల ప్రవాహం లేదు. కేంద్ర నిధుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఒకే రకమైన హక్కు ఉంటుంది. సెంటిమెంట్ అన్నది వనరుల పరిమాణాన్ని నిర్ధారించలేదు. ఏ రాష్ట్రానికి ఎంత నిధులివ్వాలన్నది ఆర్థిక సంఘం నిర్ణయిస్తుంది. విభజన కారణంగా ఏపీ దెబ్బతిన్న విషయం నాకు తెలుసుకాబట్టి వ్యక్తిగతంగా వారి పట్ల సానుభూతి ఉంది. అని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో సమానమైన మొత్తాన్ని అందించడానికి కేంద్రం కట్టుబడి ఉందని కూడా జైట్లీ ప్రకటించారు.

# నేను ప్రజల మనిషిని .. కేంద్రానికి భయపడేదిలేదు

## జనసేన అధినేత పవన్‌కల్యాణ్

అమరావతి : రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై పోరాటానికి జనసేన సిద్ధంగా ఉందని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఆయన విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్.. తన తండ్రి కమ్యూనిస్టు సానుభూతిపరులని, అవినీతికి, దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు పోరాటం చేస్తాయన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు హైదరాబాద్‌లో చేసిన పోరాటాలు తనకు స్ఫూర్తి అని తెలిపారు. లెఫ్ట్ పార్టీలు పని చేసుకుంటూ వెళ్తాయే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించవన్నారు. 25మంది ఎంపీలను భయపెడితే 5కోట్ల మంది ప్రజలు భయపడరని.. ఆ విషయం కేంద్ర ప్రభుత్వ పెద్దలు గమనించాలని హితవు పలికారు. జనసేన, వామపక్షాలు కేంద్రం బెదిరింపులకు భయపడవని... కేంద్రంపై పోరాటంలో అవసరమైతే ప్రాణాలైనా అర్పిస్తామని తెలిపారు. ప్రత్యేకహోదా కోసం ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాట పూటకో మాట మార్చే వైఖరి సరికాదన్నారు.

ప్రత్యేక హోదా గురించి ఆ రోజు పార్లమెంట్‌లో అడిగిన వారికి హోదాలు పెరిగాయే తప్ప రాష్ట్రానికి మాత్రం ప్రత్యేక హోదా రాలేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఖనిన్నటివరకు జగన్ నన్ను తెదేపా మనిషి అన్నారు..

## మారుమూల గ్రామాలలో
# రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాఖపట్నం: ఏజెన్సీ ప్రాంతంలో గల మారుమూల గ్రామాలలో రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాల్సిందిగా లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిస్ట్ (ఎల్‌డబ్ల్యుఇ) ప్రోగ్రామ్ ఎడ్వైయిజర్ రిటైర్డ్ డిజిపి దుర్గా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో రోడ్ల నిర్మాణాలపై పంచాయితీరాజ్, అటవీశాఖ అధికారులతో సమీక్షిం చారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద ఉన్న రోడ్ల నిర్మాణాలు కూడా వేగవంతంగా పూర్తి చేయా లన్నారు. రోడ్ల నిర్మాణాలకు సంబంధించి నూతన సాంకేతికను ఉపయో గించి తక్కువ సమయంలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. అటవీశాఖ అనుమతులకు సంబంధించి త్వరగా పూర్తయ్యే విధంగా ప్రోసెస్ చేపట్టాలన్నారు. పంచాయితీరాజ్ ఎస్ఇ వేణుగోపాల్ మాట్లాడుతూ నక్సల్ ప్రభావిత మండలాలకు సంబంధించి మొత్తం 54 పనులున్నాయని, వీటిలో 25 పనులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

14 పనులకు సంబంధించి టెండరు పిలవడం జరిగిందని, మొదటిసారి పిలిచిన టెండరులో ఎవరూ ముందుకు రాలేదన్నారు. తిరిగి రెండవసారి టెండరు పిలవడం జరిగిందని, 33 పనులకు సంబంధించి సర్వే పూర్తయ్యిందని, అటవీశాఖ క్లియరెన్స్ రావల్సి ఉందన్నారు.



ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, రూరల్ ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ, నర్సీపట్నం ఓఎస్‌డి అరీఫ్ హఫీజ్, విశాఖపట్నం, నర్సీపట్నం, పాడేరు డిఎఫ్ఓలు అలాన్ ఛాంగ్ తెరాన్, రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com